ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 06, మే 2026 16 పేజీలు




# అర్హతే ప్రామాణికం

**మూడు నెలల్లో పరిష్కారం!**
**ప్రజా దర్బార్ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభయం**
**సాదాబైనామాలకు 35 రోజుల్లోనే మోక్షం..**
**అక్రమాలకు తావులేదు**

**ప్రభాతవార్త, ఖమ్మం రూరల్**

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుకు మూడు నెలల్లోపు పరిష్కారం చూపుతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఆయన పాల్గొని, బాధితుల నుంచి స్వయంగా విన్నపాలను స్వీకరించారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరగత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ తెచ్చిన తంటాలతో రైతులు పడుతున్న ఇబ్బందులను తాము భూ భారతి ద్వారా తొలగిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా సాదాబైనామా దరఖాస్తులను అర్హత మేరకు రాబోయే 35 రోజుల్లో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అయితే, సాదాబైనామా పేరుతో ప్రభుత్వ భూములను కాజేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, అటువంటి దరఖాస్తులను తిరస్కరిస్తామని గట్టిగా హెచ్చరించారు. ప్రజల ముంగిటకే పాలముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, నిరుద్యోగ యువత పక్షాన ప్రభుత్వం నిలబడుతుందని మంత్రి పునరుద్ఘాటించారు. ఇప్పటి వరకు నిర్వహించిన 7 క్లస్టర్ల పరిధిలో వచ్చిన పది వేల దరఖాస్తులలో 5 వేల వరకు ఇందిరమ్మ ఇళ్ల కోసమే రావడం ప్రజల అవసరాన్ని సూచిస్తోందని, వీటిని ప్రాధాన్యత

## వేసవి కాలంలో తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండాలి

**ఫీల్డ్ స్థాయిలో సమన్వయం, అప్రమత్తతతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

2లో...




# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యం

**ఇంటర్, పదోతరగతి ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక సప్లిమెంటరీ క్యాంపులు**
**టెలికాన్ఫరెన్స్లో సమీక్షించిన జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, మే 5 ప్రభాతవార్త:**

జిల్లాలో ఇంటర్మీడియట్, పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సప్లమెంటరీ క్యాంపులు, పాఠశాలల మౌలిక సదుపాయాలు, అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ చేపడుతున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్

2లో...









# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యం

## మొదటి పేజీ తరువాయి..

అంకిత్ మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంఈఓలు, విద్యాశాఖ అధికారులు, ఇంటర్మీడియట్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మండలాల వారీగా ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థుల వివరాలను సేకరించి, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచిం చారు. భద్రాచలం, పాల్వంచ, చంద్రుగొండలో నిర్వహిస్తున్న సప్లమెంటరీ క్యాంపుల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని సమీక్షించి, ప్రతి విద్యార్థి ఈ క్యాంపులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 13 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఈ తరగతుల ద్వారా విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి హాజరు మరియు అభ్యాస పురోగతిపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా పదోతరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం కూడా సమ్మర్ క్యాంపులు నిర్వహించాలని, మండలాలు, పాఠశాలల వారీగా ఫెయిల్ విద్యార్థుల వివరాలతో సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ క్యాంపుల ద్వారా విద్యార్థుల లోపాలను గుర్తించి, లక్ష్యబద్ధంగా బోధన చేపట్టి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని పాఠశాలల్లో వివిధ దశల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమగ్రంగా సమీక్ష నిర్వహించిన కలెక్టర్, అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల పునః ప్రారంభానికి ముందే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుదీకరణ వంటి మౌలిక వసతులు 100 శాతం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 12 నుండి విద్యాశాఖ ద్వారా చేపట్టబడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి విజయవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అధికారులు తమ మండలాల్లో చేపడుతున్న చర్యలపై వివరాలు తెలియజేయగా, కలెక్టర్ తగిన సూచనలు చేశారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం దిశగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# అర్హతే ప్రామాణికం..

## మొదటి పేజీ తరువాయి..

క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ల తొలగింపు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ , వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ఫీల్డ్ స్థాయిలో సమన్వయం, అప్రమత్తతతో పనిచేయాలి**

**తాగునీటి సమస్యలపై తక్షణ స్పందన అవసరం**

**డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం మే 5, ప్రభాతవార్త**

వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ.. త్రాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని, ఫీల్డ్ స్థాయిలో అవసరమైన సమన్వయం చేసి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగాఉండాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్‌లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాసేవలో స్పందన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్యలు కేవలం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముండటంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలు, నష్టాలను వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేయాలని సూచించారు. రోడ్డు పనుల సమయంలో పైప్‌లైన్ దెబ్బతిన్నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఖర్చు భరింపజేయాలని తెలిపారు. మండలాల వారీగా త్రాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని, తదుపరి స్థానిక వనరులను వినియోగించాలని, అవసరమైతే బోర్వెల్ ఏర్పాటు చేయాలని, చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని దశలవారీ చర్యలు సూచించారు. ఎత్తైన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటినీ సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన త్రాగునీటి నిధులను జెడ్పీ సీఈఓ సమన్వయంతో అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. సరఫరా లేని ఇళ్లను గుర్తించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటా యని, గ్రామాలు, మున్సిపాలిటీలలో స్థానిక సంస్థలు చిన్న, చిన్న నీటి గుంతలు (వాటర్ పిట్స్) ఏర్పాటు చేసి వాటికి తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్‌హెచ్ఓలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్‌స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తగిన ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. లేబర్ శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కోచింగ్ సెంటర్లు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు బయట నిద్రించకుండా అవగాహన కల్పించాలని, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో త్రాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, సిపిఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మిషన్ భగీరథ ఎస్ఈ, ఈఈ, ఎస్ఈ పి.హెచ్., గ్రౌండ్ వాటర్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఏపిడిలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆస్తమా దినోత్సవం సందర్భంగా గ్రేస్ హాస్పిటల్స్ తనికెళ్ళ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కొణిజర్ల, ప్రభాతవార్త**





ప్రపంచ ఆస్థమా దినోత్సవం సందర్భంగా, గ్రేస్ హాస్పిటల్స్, తనికెళ్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి , హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యులు హాజరై ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సారంగపాణి గారు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, వైరా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు అందించారు. డా. ఆశిష్ చౌహాన్, డా. సామ్యూల్, డా. ఆశిష్ గార్గ్ గారు శిబిరంలో చురుకుగా పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. డాక్టర్ విక్టోరియా మరినేని , ఎండీ, గ్రేస్ హాస్పిటల్స్ మరియు బిషప్ జేకబ్ గారు మాట్లాడుతూ, ఆస్థమా దినోత్సవం సందర్భంగా పేద మరియు అవసరమైన ప్రజలకు సేవలు అందించిన కాంటినెంటల్ హాస్పిటల్స్ వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ హాస్పిటల్స్‌కు చెందిన వైద్యులు, నర్సులు, మేనేజర్లు, సిబ్బంది మరియు ఇతర సిబ్బంది చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పీజీ నూతన పాఠ్య ప్రణాళికలను సమయానికి సిద్ధంచేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే 5 ప్రభాతవార్త :**

2026-27 విద్యా సంవత్సరానికి పీజీ నూతన పాఠ్య ప్రణాళికలను సమయానికి సిద్ధం చేయాలి" అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు, ప్రిన్సిపాళ్లతో కలిసి ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు పీజీ డిగ్రీ కోర్సుల్లో క్రెడిట్ విధానం అమల్లో ఉంటుందని వైస్ ఛాన్సలర్ తెలిపారు. పరీక్షా విధానంలో కూడా నూతన మార్పులు అమలు చేయనున్నట్లు చెప్పారు. సంబంధిత బోర్డ్‌ఆఫ్ స్టడీస్ అనుమతి మే 20లోపు తీసుకుని విశ్వ విద్యాలయానికి సమర్పించాలని సూచించారు. నూతన సిలబస్‌లో కృత్రిమ మేధస్సు, క్వాంటం టెక్నాలజీ, వంటి అంశాలను చేర్చడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

## వైరా ఏరులో పడి బాలిక మృతి

**వంగవీడు గ్రామంలో విషాదం**

**మధిర మే 5 ప్రభాతవార్త**



గ్రామ శివారులో కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జిని చూసేందుకు వెళ్లి వీటిలో దిగి విద్యార్థి గల్లంతై మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుడిద జితేంద్ర కుమార్తె దీక్షి త (12)6వ తరగతి చదువుతున్నది. వేసవి సెలవులు కావడంతో స్నేహితురాళ్లతో కలిసి గ్రామ శివారులోని వైరా ఏరు వద్ద నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జిని చూసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఏట్లో దిగిన బాలిక మిగిలిన పిల్లలు లోతుగా ఉన్న ప్రాంతంలో మునిగిపోయారు. వీరు ఏటి వద్దకు వచ్చిన పరిస్థితులను వచ్చిన గమనిస్తున్న పొలాల వద్ద ఉన్న రైతులు పిల్లలు మునిగిపోతూ పెద్ద ఎత్తున కేకలు వేయడంతో స్థానికంగా ఉన్న రైతులు సంఘటన స్థలానికి చేరుకొని నలుగురు పిల్లలను బయటకు తీసుకువచ్చారు. లోతులోకి వెళ్లిన బాలికను ఒడ్డుకు తీసుకువచ్చారు. అప్పటికే బాలిక అపస్మారక స్థితికి చేరుకొని పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలించారు. బాలిక పరీక్షి ంచిన వైద్యులు బాలిక మృతి చెందినట్లు నిర్ధారించారు. అప్పటివరకు పిల్లలతో సరదాగా సంతోషంగా ఆడుకున్న దీక్షి త విగత జీవిత మారడంతో ఆమె కుటుంబంలో గ్రామంలో విషాదం నెలకొంది. బాలిక తల్లిదండ్రులు బోధిస్తున్న తీరు స్థానికులను కన్నీటి పర్యంతం చేసింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై లక్షీ ్మ భార్గవి తెలిపారు.

## విద్యుదాఘాతానికి రెండు ఆవులు మృతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 5:**

మండల పరిధి రాజారావుపేట ప్రాంతంలోని చేలల్లో మేతకు వెళ్లిన రెండు ఆవులు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి మంగళవారం మృతి చెందాయి. గాలి దుమారం కారణంగా ఆ ప్రాంతంలో వ్యవసాయ విద్యుత్ తీగలు తెగిపడి ఉండటం, మేతకు వెళ్లిన ఆవులు ప్రమాదవశాత్తు వాటికి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. అటువైపు కొందరు వెళ్లడంతో ఆవులు మృతి చెందిన విషయం బహిర్గతమైంది. రాజారావుపేట, పాపకొల్లు గ్రామాల రైతులకు చెందిన ఆవులుగా భావిస్తున్నారు, వీటి విలువ సుమారు లక్ష వరకు ఉంటుందని స్థానికులు అంచనా వేస్తున్నారు.

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి

**సుజాతనగర్, మే 5 ప్రభాతవార్త:**



సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తగూడెం కార్పొరేషన్ కోమటిపల్లి గ్రామానికి చెందిన బాదావత్ శ్రీను (45) అను వ్యక్తి సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు తన ఇంటి నుంచి బయలుదేరి ఊరి వెనక ఉన్న నిమ్మలకుంట చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో చెరువు కట్టమీద అతని బట్టలు, చెప్పులను అతని కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు తెలియపరచగా సోమవారం రాత్రి సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి, చుంచుపల్లి వెంకటేశ్వర్లు చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం ఉదయం తెల్లవారుజామున 6 గంటలకు శ్రీను చనిపోయి చెరువుపై తేలాడు. బాదావత్ శ్రీను నిమ్మలకుంట చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయి చనిపోయినాడు అని అతని భార్య బాదావత్ శారద ఇచ్చిన దరఖాస్తు మీద కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నాము. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త**

ఖమ్మం పట్టణం శ్రీరామ్ నగర్ముస్తాఫానగర్ ప్రాంతానికి చెందిన చెల్లని చెక్కు కేసులో నిందితుడైబండారు సైదయ్య 35 కి సంవత్సరం జైలు శిక్ష తో పాటు ఫిర్యాది కి నష్టపరిహారం కింద ఎనిమిది లక్షల రూపాయలు చెల్లించాలని ఖమ్మం మొదటి అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి బెక్కమ్ రజని మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు.. ముస్తాఫా నగర్ కు చెందిన ఫిర్యాది రెడ్డి మళ్ళ గోపిరెడ్డి వద్ద నిందితుడు 15 ఏప్రిల్ 2015 నాడు ఫిర్యాది వద్ద నిందితుడు తమ కుటుంబ అవసరాల నిమిత్తం 6 లక్షల రూపాయల ను అప్పుగా తీసుకుని అదేరోజు ప్రాంసరి నోటు రాసిచ్చాడు. ఫిర్యాది తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా6 సెప్టెంబర్ 2016 నాడు ఎనిమిది లక్షల రూపాయల కు నిందితుడు పిర్యాదికి చెక్కు జారీ చేశాడు. అట్టి చెక్కు ను ఫిర్యాది తన బ్యాంకు ఖాతాలో జమ చేయగా నిందితుని ఖాతాని క్లోజ్ చేసినట్లుగా బ్యాంక్ వారు మెమ్ ఇవ్వగా ఫిర్యాది తన న్యాయవాది చింతల వెంక ద్వారా లీగల్ నోటీసు జారీ చేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేయగా కేసు లోని సాక్షులను విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో పై విధంగా శిక్ష విధిస్తు తీర్పు చెప్పారు.

## ముత్యాలమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయండి

**కామేపల్లి సీతారామ కళ్యాణ ఉత్సవ కమిటీ**

**కామేపల్లి, మే 5 ప్రభాతవార్త:**

ముత్యాలమ్మ తల్లి విగ్రహ పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్ర మైన కామేపల్లి లో బుధవారం ఉదయం 9:52 నిమిషాలకు స్థానిక ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్నట్లు సీతారామ కళ్యాణ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మంగళవారం తె లిపారు.మహోత్సవ వేడుకల్లో భాగంగా గణపతి పూజ,పుణ్యాహవచనం, హోమం, పూర్ణాహుతి, అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు, గ్రామస్తులు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించినట్లు వారు తెలిపారు.

## కామేపల్లి లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ జయంతి

**నివాళులర్పించిన వింజం నాగభూషణం మహోన్నత నాయకుడు**

**మార్క్సదుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీను**

**కామేపల్లి, మే 5 ప్రభాతవార్త :**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కారల్ మార్క్స 200 వ,జయంతిని మండల కేంద్రమైన కామేపల్లి లోని గుండా బిక్షం రెడ్డి భవన్ లో మంగళవారం ఘనంగా ని ర్వహించారు.ఈ సందర్భంగా కారల్ మార్క్స ఫోటోకు పార్టీ సీనియర్ నాయకులు వింజం నాగభూషణం నివాళులర్పించా రు.అనంతరం ఆయన మాట్లాడుతూ కారల్ మార్క్స ప్రపంచానికే మార్గదర్శి, మ హోన్నత నాయకుడు అన్నారు.మార్క్సిస్టు యోధుడుగా ప్రఖ్యాతిగాంచిన నాయకుడు అన్నారు.ఆయన 200 సంవత్సరాల క్రితమే ప్రపంచంలో ఏం జరగబోతోంది అని దశ నిర్దేశం చేసిన మహోన్నత ఉపాధ్యా యునిగా ఆయన ప్రఖ్యాతిగాంచిన నాయకుడు అన్నారు.ఆనాడు వారు చేసిన పోరాటాలను ఈనాటికి మరువలేని విధంగా ఉన్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ,మాజీ మండల కార్యదర్శి బి.శ్రీను, నాయకులు ప్రొద్దుటూరు అనంత రాములు,రేగల నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు రామకృష్ణాపురంలో బూడియ బాపు భోగ్ బండారో పుణ్య ఆరాధన కార్యక్రమం

**ఆంగోత్ రమేష్ సాధు,తేజవత్ నందు సాధు**

**కామేపల్లి, మే 5 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు బూడియ బాపు భోగ్ బండారో,పుణ్య ఆరాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంగోత్ రమేష్ సాధు, తేజవత్ నందు సాధు మంగళవారం తెలిపారు.అత్యంత భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయ బద్ధంగా ఆయా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు,గ్రామస్తులు,ప్రజా ప్రతి నిధులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని వారు కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహించినట్లు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలు

**చిట్యాల, మే 5 ప్రభాతవార్త:**

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్ వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ లు హాజరై మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోష్యం చెప్పారు. తమ నేత గండ్ర వెంకట రమణారెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు తౌకం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్రావు, ఏరుకొండ రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు ,పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, జంబల చంద్రమోళి ,సాద మల్లయ్య, దామెర రాజు, చందు, కైలాపూర్ సర్పంచ్ కొడారి ఓదెలు, వేముల హరీష్, దామర బోయిన నారాయణరావు, జెట్టి కుమార్, చేరి రవీందర్, ముడుతన పెల్లి రాజు, మెడిపెల్లి శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి

**మొగుళ్లపల్లి, మే 05, ప్రభాత వార్త:**

ప్రమాదవశత్తు తాటిచెట్టుపై నుండి గీత కార్మికుడు మృతిచెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది.గ్రామస్థుల కథనం ప్రకారం పిడిసిల్ల గ్రామానికి చెందిన నేరెళ్ల మొగిలి (50) కులవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకుజారీ కింద పడిపోవడంతో తీవ్ర గాయాలైయి అక్కడిక్కడే మృతిచెందాడు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మొగిలి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్రేషియా అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## నేరెళ్ల మొగిలి కుటుంబాన్ని పరామర్శ

**మొగుళ్లపల్లి, మే 05, ప్రభాత వార్త:**

స్థానిక పోలీస్ స్టేషన్లో వాహనానికి డ్రైవర్ గా పనిచేస్తున్న నేరెళ్ల వెంకటేష్ తండ్రి నేరెళ్ల మొగిలి నిన్న రాత్రి తాటి చెట్టు పై నుండి జారిపడి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఘనపురం ఎస్ఐ బి.అశోక్ పిడిసిల్ల గ్రామానికి చేరుకొని మొగిలి మృతి దేహాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల ఆర్థిక సాయం చేసి అందించారు .ఆయన వెంట చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, మొగుళ్లపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల సారయ్య, రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసయ్య పాల్గొన్నారు.



## బాల కోర్రాజుల స్వామి జాతర వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
రెండు సంవత్సరాలకు ఒకసారి వైభవంగా జరిగే నాయకపోడు తెగ ఇలవేల్పులైన బాల కోర్రాజుల స్వామి జాతరను చిన్న, పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులందరూ కలిసి ఘనంగా జరుపుకుంటారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలోని తన ఛాంబర్లో భద్రాచలం అశోక్ నగర్ కొత్త కాలనీలో జరగనున్న బాల కుర్రాజుల స్వామి వారి జాతర వాల్ పోస్టర్లను నాయకపోడు ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ... నాయకపోడు తెగ వంశస్థులు తమ ఇలవేల్పు అయిన బాల కుర్రాజుల స్వామి కటాక్షం కోసం, కుటుంబాలు క్షేమంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. ఆదివాసి నాయకపోడు ఆరాధ్య దైవమైన బాల కుర్రాజుల స్వామి ఉత్సవాలు ఈనెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు వారం రోజుల పాటు ఘనంగా జరుగుతాయని తెలిపారు. మే 15వ తేదీన చివరి రోజు పెద్ద ఎత్తున ఖిఅగ్నిగుండంఖి ప్రవేశంతో ఈ సంబరాలు ముగుస్తాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు ఉత్సవ కమిటీ సభ్యులు తెల్లం రమణయ్య, పుల్లయ్య, మారయ్య, పూజారి కొండయ్య, లక్క రామకృష్ణ, పాశం భరత్, జమ్మల శ్రీను, ముర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం

**- పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు పాలకవర్గ సభ్యులు కూడా తమ పదవుల్లోకి తిరిగి వచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో గతంలో బాధ్యతలు నిర్వహించిన పాత పాలకవర్గాలకు మళ్లీ బాధ్యతలు చేపట్టే అవకాశాన్ని కల్పిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పాత పాలకవర్గాలు తిరిగి బాధ్యతలు స్వీకరించాలని సూచించింది. ఈ నేపథ్యంలో సొసైటీ పాలకవర్గం సభ్యులు తమ తమ పదవుల్లో బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ, హైకోర్టు తీర్పుతో తమకు మరోసారి బాధ్యతలు నిర్వహించే అవకాశం రావడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం సూచనల మేరకు పీఏసీఎస్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, పారదర్శకంగా వ్యవహరిస్తూ సభ్యుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. మండలంలోని రైతుల సంక్షేమం కోసం అందరితో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువులోని మట్టి రైతులకు ఉచితం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
చెరువులోని సారవంతమైన మట్టిని రైతులు తమ పొలాల్లోకి ఉచితంగా తోలుకొనుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు నీటిపారుదల శాఖ డి ఈఈ మధుసూదన్ రావు తెలిపారు మంగళవారం దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు కార్యదర్శులు తో ఒక సమావేశాన్ని నిర్వహించారు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు చెరువులోని మట్టిని రైతులు ఉచితంగా తోలుకోవచ్చని అందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు అనుమతి తీసుకోవలసి వస్తుందని ఆయన తెలిపారు వాణిజ్య అవసరాల కోసం నిర్దేశించిన రుసుమును చెల్లించి చెరువులు చెరువులో మట్టి తోలకాలు చేసుకోవచ్చని అందుకు సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిఅని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్ ఏ ఈ రాజు సుహాస్ పలువురు సర్పంచులు ప్రజాప్రతినిధులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మ సాగర్ భూనిర్వాసితులతో సమావేశం

**- సమావేశానికి హాజరైన సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సీతమ్మ సాగర్ భూ నిర్వాసితుల రైతులతో మంగళవారం ఒక సమావేశం జరిగింది ఈ సమావేశానికి భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట పాల్గొన్నారు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కింద నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం ప్రస్తుతం నష్టపరిహారం పెంచిందన్నారు గతంలో ఎకరానికి ఎనిమిది లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించిన ప్రభుత్వం ఆ నష్టహపరిహారాన్ని ఎకరానికి 11,50,000 రూపాయలకు పెంచిందన్నారు ఈ భూ సేకరణలో ఎల్ ఎన్ రావు పేట గ్రామ పరిధిలో 50 ఎకరాలు పెద్ద బండి రేవు గ్రామ పరిధిలోని 24 ఎకరాలు రైతులు నష్టపోతున్నారు నష్టపరిహారాన్ని పెంచాలని రైతులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు ఎకరానికి 20 లక్షల నుండి 25 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తున్నట్లు సబ్ కలెక్టర్ రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ నీటిపారుదల శాఖ అధికారులు పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు అధికారులు రైతులు రైతు నాయకులు ప్రజాప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలు ఆయిల్ ఫామ్ పంటలపై రైతులకు అవగాహన



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం సందర్భంగా ఉద్యాన పంటల సాగు ఆయిల్ పాము సాగు విస్తీర్ణం పెంపుదలకు ప్రత్యామ్నాయలు పంటల సాగు భద్రాచలం నియోజకవర్గం లో కూడా పంటలు పండించాలని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు రైతులకు అవగాహన కల్పించారు మండల పరిధిలోని చిన్న బండి రేవు గ్రామం వద్ద మంగళవారం రైతులతో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అధికారులతో సమన్వయంతో రైతులు ముందుకు వెళ్ళి పంట సాగు చెయ్యాలని లాభసాటి వ్యవసాయం చేయాలన్నారుఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## భద్రగిరి నాథునికి వెండి పళ్లెం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్ర స్వామివారికి బుధవారం ఒక భక్తుడు విలువైన కానుకను సమర్పించారు. భద్రాచలం పట్టణానికి చెందిన స్థానిక వాస్తవ్యులు మద్దాల భవాన్ సాయి మెహర్ స్వామివారిపై ఉన్న భక్తిశ్రద్ధలతో సుమారు రూ.1,70,000 విలువైన వెండి పళ్లాన్ని ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా భవాన్ సాయి మెహర్ ఆలయ అధికారులను కలిసి ఈ వెండి కానుకను అధికారికంగా అందజేశారు. ఆలయ అర్చకులు దాతకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను బహూకరించారు. కాగా, ఈ వెండి పళ్లెం బరువు సుమారు 655 గ్రాములు ఉంటుందని ఆలయ వర్గాలు వెల్లడించాయి. స్వామివారి నిత్య కైంకర్యాల్లో భాగంగా ఈ పళ్లాన్ని ఉపయోగించనున్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఐటీడీఏ పీఓ బి. రాహుల్**

**భద్రాచలం,ప్రభాతవార్త :**



గిరిజన విద్యార్థినీ విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాల్లో (సమ్మర్ క్యాంప్) నిష్ణాతులైన శిక్షకులు నేర్పించే కళలను శ్రద్ధతో నేర్చుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాల, వికాసం పాఠశాలల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నేర్చుకుంటున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డాన్స్, సంగీతం, కంప్యూటర్ శిక్షణ తరగతులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాశక్తిని, సృజనాత్మకతను వెలికితీసేందుకే ఈ ప్రత్యేక శిక్షణా క్యాంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షకులు అందించే సలహాలు, సూచనలను పాటిస్తూ ప్రతిరోజూ క్రమం తప్పకుండా సాధన చేస్తే.. ఇక్కడ నేర్చుకున్న కళలు భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులకు కేవలం థియరీ కాకుండా.. కంప్యూటర్ రెజ్యూమ్ తయారీ, ఎంఎస్ వర్డ్ మరియు ఇతర అభ్యాసాలను అర్థమయ్యే రీతిలో ప్రాక్టికల్‌గా చేయించాలని శిక్షకులను ఆదేశించారు. ఆర్ట్, క్రాఫ్ట్, డాన్స్ విభాగాల్లో పిల్లలు క్రమశిక్షణతో నేర్చుకుంటున్న తీరును, వారి ప్రదర్శనలను పరిశీలించిన పీఓ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్) అశోక్, క్యాంప్ ఇంచార్జ్ నాగరాజు, పీడీ వసంత్, పిఈటి మహాలక్ష్మి, రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు) నటరాజ్, విజయలక్ష్మి, నాగలక్ష్మి, సుజాత మరియు ఐటీడీఏ సిబ్బంది పాల్గొన్నారు.



# కోఆపరేటివ్ సొసైటీకి కొత్త పాలకవర్గం బాధ్యతలు స్వీకారం



**పాల్వంచ టౌన్ ,మే 05,ప్రభాతవార్త:** రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తామని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు పాలకవర్గ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీ పర్సన్ ఇంచార్జి ఎం.జయశ్రీ నుండి కొత్వాల శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టగా, వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్‌తో పాటు సభ్యులు బుడగం రామ్మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, సామా జనార్ధనరెడ్డి, భూక్యా కిషన్, యర్రంశెట్టి మధుసూదన్ రావు పదవులు స్వీకరించారు. కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, రైతుల బాగోగుల కోసం తిరిగి పాలకవర్గాలను నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ జి.లక్ష్మీ నారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముని్సపాలిటీలో డీజిల్ చోరీ కలకలం

## - చెత్త వాహనాల నిర్వహణపై విమర్శలు



**పాల్వంచ టౌన్, మే 05, ప్రభాతవార్త:**
కొత్తగూడెం నగర పాలక సంస్థ పరిధిలోని పాల్వంచ సబ్ డివిజన్‌లో మున్సిపల్ వాహనాల నిర్వహణ, డీజిల్ చోరీ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. చెత్త సేకరణకు ఉపయోగించే వాహనాల నుండి డీజిల్ మాయం అవుతున్న ఘటనలు వెలుగులోకి రావడంతో పారిశుధ్య సేవలపై ప్రభావం పడుతోంది. సబ్ డివిజన్ పరిధిలోని 27 డివిజన్లకు మొత్తం 27 చెత్త సేకరణ వాహనాలు, ట్రాక్టర్లు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేవలం 18 వాహనాలు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగిలిన 9 వాహనాలు మరమ్మతుల పేరుతో నిలిపివేయబడినట్లు సమాచారం. దీంతో పట్టణంలో చెత్త సేకరణ పనులు అస్తవ్యస్తంగా మారుతున్నాయి. ఇదే సమయంలో, వాహనాలకు నింపిన డీజిల్ రాత్రివేళల్లో మాయం అవుతున్నట్లు డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఫుల్ ట్యాంక్ చేసిన వాహనాలను సబ్ డివిజన్ కార్యాలయం సమీపంలోని వెలుగు కార్యాలయ ప్రాంగణంలో పార్క్ చేస్తున్నప్పటికీ, అక్కడే చోరీలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇటీవల ఈ అంశంపై డ్రైవర్లు, సిబ్బంది మధ్య వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనలపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, బయటి వ్యక్తుల కంటే అంతర్గతంగా ఉన్నవారి ప్రమేయం ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులకు నష్టం కలిగిస్తూ, ప్రజారోగ్యాన్ని ప్రభావితం చేసే ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. డీజిల్ చోరీపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు మున్సిపల్ కమిషనర్‌ను డిమాండ్ చేస్తున్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం కోరుతూ ధర్నా



**పాల్వంచ టౌన్, మే 5,ప్రభాతవార్త:**
అకాల వర్షాల వల్ల నష్టపోయిన మామిడి, వరి, మొక్కజొన్న రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పాల్వంచ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ, రైతులు రాత్రింబవళ్లు కష్టపడి పండించిన పంటలు అకాల వర్షాలు, గాలి దుమ్ముల వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. ముఖ్యంగా మామిడి తోటల్లో కాయలు రాలిపోవడంతో రైతులు తీవ్ర నష్టపోయారని, వరి, మొక్కజొన్న పంటలు రోడ్లపై ఆరబోసిన సమయంలో వర్షానికి తడిసి పనికిరాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు తక్షణమే వ్యవసాయ శాఖ ద్వారా సర్వే నిర్వహించి సరైన నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తహసిల్దార్ ప్రసాద్ వినతిపత్రం స్వీకరించి, సంబంధిత అధికారులతో త్వరితగతిన సర్వే నిర్వహించి రైతులను ఆదుకునే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కల్తి రాములమ్మతో పాటు కే మల్లేష్, రాజేష్, కందాల బుచ్చిరెడ్డి, తూము రాజయ్య, బత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాక్సిన్ రూమ్ ప్రారంభం - నవ లిమిటెడ్ సహకారం



**పాల్వంచ టౌన్ ,మే 05,ప్రభాతవార్త:**
నవ లిమిటెడ్ వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీస్ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా నిర్మించిన వాక్సిన్ రూమ్ ను శేఖర బంజర అర్బన్ హెల్త్ సెంటర్ లో నేడు ప్రారంభించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణ కుమారి మాట్లాడుతూ, వాక్సిన్ సమయంలో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను నవ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లగా, వారు త్వరితగతిన స్పందించి మూడు నెలల్లో వాక్సిన్ రూమ్ నిర్మించి అందజేసినట్లు తెలిపారు. ముఖ్య అతిథి డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ల కోసం వెయిటింగ్ హాల్ నిర్మాణం, కోవిడ్ సమయంలో సెంట్రల్ ఆక్సిజన్ సిస్టమ్ ఏర్పాటు వంటి సేవలతో ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి నవ లిమిటెడ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. డీజీఎం శ్రీ సి.హెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న హెల్త్, ఎడ్యుకేషన్, లైవ్‌లిహుడ్ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ మేనేజర్ శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, సివిల్ ఇంజనీర్ శ్రీ ఫణీంద్రచారి, కరుణాకర్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి టాపర్ పూజితను ప్రశంసించిన డీఈవో

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 5:**
మండల పరిధిలోని పీఎంశ్రీ పాపకొల్లు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కందుకూరి పూజిత పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభను కనబరచి 565/600 మార్కులు సాధించడం ద్వారా మండల టాపరుగా నిలిచారు. అంతేగాక జిల్లా స్థాయిలో పూజిత టాప్ 10లో ఏడవ స్థానం పొందారు. అత్యధిక మార్కులు సాధించిన టాప్ టెన్ విద్యార్థులను మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అభినందించడంతోపాటు నగదు ప్రోత్సహాలతో ప్రశంసించారు. ఇందులో భాగంగా పాపకొల్లు గ్రామానికి చెందిన పూజితను జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాపకొల్లు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# సొసైటీ చైర్మన్‌గా కొమ్మినేని పాండురంగారావు తిరిగి బాధ్యతలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 5:**



జూలూరుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా కొమ్మినేని పాండురంగారావు మంగళవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు తీర్పు మేరకు ఇప్పటి వరకు పర్సనల్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించిన శ్రీనివాసరావు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్లు చైర్మన్ పాండు రంగారావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. సంఘం ద్వారా రైతులకు అందించే సేవలను మరింత చేరువ చేస్తామని, ముఖ్యంగా ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ సకాలంలో ఎరువులు, విత్తనాలు అందేలా ముందస్తు ప్రణాళికలతో పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ నరసింహారావు, డైరెక్టర్లు యల్లంకి సత్యనారాయణ, చాపలమడుగు రామ్మూర్తి, హేమ్లా, రెడ్డిబోయిన రాము, పాపిన్ని వెంకయ్య, తిరువెంగళరావు, శిరంశెట్టి రామారావు, జవహర్‌లాల్ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు సుస్థిర లాభాలు: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**ములకలపల్లి, మే 5 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారం సందర్భంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన సదస్సు మంగళవారం ములకలపల్లిలో ఘనంగా నిర్వహించబడింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాల రైతులకు ఉద్యాన పంటల సాగు, ముఖ్యంగా ఆయిల్ పామ్ విస్తరణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, స్థానిక నేలలు మరియు వాతావరణం ఉద్యాన పంటలకు అనుకూలమని తెలిపారు. రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ఆధునిక సాంకేతికతను అవలంబించి పంట మార్పిడి చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, యాంత్రీకరణ సౌకర్యాలను వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఏటీఎంఏ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు అధిక యూరియా వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించి, భూసార పరీక్షల ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.పి.ఝాన్సీరాణి, డా.పి.నీలిమ పంట వైవిధ్యీకరణతో పాటు ఆయిల్ పామ్ సాగులో నీటి, ఎరువుల సమర్థ నిర్వహణపై రైతులకు మార్గదర్శనం చేశారు. ఉద్యాన శాఖ అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ పథకాల వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ డి.ఎం. శంకర్, మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, ఏఈఓలు వ్యవసాయ కళాశాల విద్యార్థులు హాజరయ్యారు. హార్టికల్చర్ అధికారులు వేణుమాధవ్, ఈశ్వర్ శాస్త్రవేత్తల ద్వారా నేరుగా సాగు పద్ధతులపై అవగాహన పొందడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. సుమారు 300 మందికిపైగా రైతులు పాల్గొన్నారు.



# హైకోర్టు ఆదేశాలతో ముదిగొండ సొసైటీల పాలకవర్గం కొనసాగింపు

**- చైర్మన్‌గా యలగొండ స్వామి, ఉపాధ్యక్షుడిగా బట్టు పురుషోత్తం బాధ్యతల స్వీకారం**

**ముదిగొండ ప్రభాతవార్త, మే 5:**
ముదిగొండ సహకార సొసైటీ చైర్మన్‌గా తుపాకుల యలగొండస్వామి మంగళవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షుడిగా బట్టు పురుషోత్తం కూడా బాధ్యతలు చేపట్టారు. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రస్తుత పాలకవర్గం కొనసాగనుంది. ముదిగొండ సొసైటీ పాలకవర్గం గడువు గతంలోనే ముగిసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలుగా పాలకవర్గం పదవీకాలాన్ని పొడిగిస్తూ వచ్చింది. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా సొసైటీల పాలకవర్గాలను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నామినేటెడ్ విధానంలో కొత్త పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు సొసైటీ చైర్మన్లు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన హైకోర్టు, ప్రస్తుతం ఉన్న సొసైటీల పాలకవర్గాలను కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ముదిగొండ సొసైటీ చైర్మన్‌గా తుపాకుల యలగొండస్వామి, ఉపాధ్యక్షుడిగా బట్టు పురుషోత్తం తిరిగి పదవీ బాధ్యతలు స్వీకరించారు. దీంతో ముదిగొండ సొసైటీలో ప్రస్తుత పాలకవర్గం కొనసాగనుంది.



# ఆయిల్ ఫామ్ సాగుపై రైతుల దృష్టి సారించాలి

**పంట మార్పిడి విధానాలతో రైతులకు మేలు**

**ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు**



**మధిర మే 5 ప్రభాతవార్త :**
రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం ద్వారా అధిక ప్రయోజనాలను పొందవచ్చునని వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు సూచనలు చేశారు. మంగళవారం వ్యవసాయ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యాన పంటల సాగు ఆయిల్ పామ్ సాగు పెంపు ప్రత్యామ్నాయ పంటలు సాగు అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. మధిర డివిజన్ వ్యవసాయ సంచాలకులు విజయ చంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏం సి చైర్మన్ బండారు నరసింహారావు వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి , వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కర్నాటి రామారావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ పరిశోధన స్థానం సైంటిస్టు నాగస్వాతి తదితరులు పాల్గొని మాట్లాడారు, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు మొక్కజొన్న పంట అయిపోయిన తర్వాత వాటి యొక్క అవేశేషాలను కాల్చవద్దని సూచించారు అలా కాల్చితే భూసారము భూమిలో మేలు చేసే సూక్ష్మజీవులు వానపాములు అన్ని చనిపోతాయని విపరీతమైన ఆస్తి నష్టము అని ప్రాణ నష్టము జరిగే అవకాశం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గుచూపాలని, రైతులు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు పండించాలని, బిందు సేద్యం పరికరాలను వాడుకోవాలని ఏ డి ఏ సూచించారు. రైతులు పంట మార్పిడి చేయాలని అపరాలు సాగు చేయాలని మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని శాస్త్రవేత్త స్వాతి కోరారు. ఉద్యాన అధికారులు ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను గురించి రైతులకు వివరించారు కూరగాయల విస్తీర్ణం మరియు ఆయిల్ పామ్ తోటల పెంపకం పండ్ల తోటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. వివిధ గ్రామ సర్పంచులు, ఆయిల్ పామ్ రైతులు, కూరగాయల రైతులు, కూరగాయల వాలంటీర్స్, సాయిల్ ల హెల్త్ కార్డు వాలంటీర్లు, ఉద్యాన అధికారి విష్ణు, మధిర డివిజన్ 5 మండలాలకు సంబంధించిన అగ్రికల్చర్ ఆఫీసర్స్ మరియు అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్, టీజీ ఆయిల్ ఫేడ్ ఫీల్డ్ ఆఫీసర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే టిఎన్‌టియుసి మిత్రపక్షాల లక్ష్యం

**- మెరుగైన వేతన ఒప్పందం టిఎన్టియుసికే సాధ్యం అని 14వ వేతన ఒప్పందమే సాక్ష్యం**

**- టిఎన్‌టియూసి అధ్యక్షులు హరిప్రసాద్**







**సారపాక, ప్రభాతవార్త:**
ఐటీసీలో కార్మికుల సంక్షేమమే టిఎన్టియుసి మిత్రపక్షాల లక్ష్యమని, ఐటీసీ కర్మాగారంలో ఎన్నడూ లేని విధంగా కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేశామని టిఎన్టియుసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ అన్నారు. సారపాక ఐటిసి గేటు వద్ద మంగళవారం ఏర్పాటుచేసిన జనరల్ బాడీ సమావేశంలో 14వ వేతన ఒప్పందంలో సాధించిన పలు అంశాలను ఆయన వివరించారు. కార్మికుల కు న్యాయమైన మెరుగైన వేతనాలతో పాటు కార్మికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందించేలా చూస్తున్నామన్నారు. పర్మినెంటు, బదిలీ, కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతనాల ప్యాకేజితో పాటు ఐటీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం 300 మందికి సరిపోయే విధంగా భోజన వసతి కల్పించేలా కమ్యూనిటీ హాల్ స్టేజిపై టవర్ ఏసీ నిర్మించేలా విశాలమైన వంటశాలను ఏర్పాటు చేసే విధంగా ఐటీసీ యాజమాన్యం నుంచి అప్రూవల్ తీసుకొచ్చామని చెప్పారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు అనుగుణంగా సాధించామని తెలిపారు. బోనస్ తోపాటు వేతనాలు మెడికల్ సౌకర్యాలు తెలిపారు. బదిలీ కార్మికులు ఒప్పందంతో కాకుండా టెక్నికల్గా పర్మినెంట్ అయ్యే విధంగా చేయించామని తెలిపారు. మహిళా కార్మికులకు అనుగుణంగా ఒప్పందం పూర్తి చేశామన్నారు. మంచి మెడికల్ ప్యాకేజితో పాటు బోనస్ ను సైతం అందించేలా ఒప్పందం చేసిన ఘనత టీఎన్టీయూసీ, మిత్రపక్షాలకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు గల్లా నాగభూషయ, సారపాక ఉప సర్పంచి కన్నెదారి రమేష్, టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి గాదె రామకోటి రెడ్డి, కరి రాజేంద్రప్రసాద్, జీవన్రెడ్డి, తాళ్లూరి జగదీశ్వరరావు, కాకర్ల సత్యనారాయణ , కార్మికులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**అదనపు కలెక్టర్ సంపత్ రావు.**

**ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని రైతులకి సూచన.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే5:** రైతులు ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందే అవకాశముందని, ఉద్యానవన ప్రత్యామ్నాయ పంటలపై కూడా ఆసక్తి చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు సూచించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర గేయంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు సాగు చేసే పంటల ధరలు డిమాండ్‌సప్లై ఆధారంగా నిర్ణయించబడతాయని, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. వంటనూనెల కోసం ఇతర దేశాలపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఆయిల్ పామ్ పంటకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర్గత పంటలను కూడా సాగు చేసుకోవచ్చని, దీని ద్వారా ద్విగుణీకృత ఆదాయం పొందవచ్చని వివరించారు. ఒకసారి ఈ పంటను సాగు చేస్తే సుమారు 30 సంవత్సరాల పాటు నిరంతర ఆదాయం లభిస్తుందని చెప్పారు.




# జనగణన ప్రక్రియ నిష్పక్షపాతంగా నిర్వహించాలి

**- శిక్షణ ముగింపులో తాసిల్దార్, కమిషనర్**

**మధిర మే 5 ప్రభాతవార్త:**



భారతదేశ జనాభా గలన ప్రక్రియ గణన ప్రక్రియ నిష్పక్షపాతంగా కొనసాగాలని ఇందుకు శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు కోరారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కొనసాగుతుమ్మధిర రూరల్, మధిర మున్సిపాలిటీలో ఇన్యూమరైటర్ల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతదేశ జనాభా గణన 2027లో ప్రతి ఒక్క సూపర్వైజర్, ఎన్యుమరేటర్ ఖచ్చితత్వము, నిష్పక్షపాతం, నిజాయితీతో విధులను నిర్వహించడం ద్వారానే దేశ భవిష్యత్తు కు ఆధారమైన నివేదిక రూపొందుతుందని అభిప్రాయపడ్డారు. ఫీల్డ్ వర్క్ సమయంలో గుర్తింపు కార్డు తప్పనిసరిగా ధరించి, మర్యాదపూర్వకంగా వృత్తిపరమైన ప్రవర్తనను పాటించాలని, సమాధానమిచ్చు వ్యక్తితో సత్సంబంధము ఏర్పరచుకుని జనాభా గణన ఉద్దేశ్యము ప్రాముఖ్యతను స్పష్టంగా వివరించాలని, సమాచారం పూర్తిగా గోప్యమైనదని, బహిర్గతం చేయబడదని హామీ ఇవ్వాలని పలు సూచనలు చేశారు., జనాభా గణన విధులలో నిరక్ష్యం ఉండకూడదని, జనాభా గణన 2027 రెండు దశలలో జరుగుతుందని మొదటి దశలో ఇండ్ల జాబితా, ఇండ్ల గణన మే 11 నుండి జూన్9 వరకు చేస్తామని, రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో చేస్తామని మే 10 వరకు స్వీయ గణన చేసుకోవచ్చునని తెలిపారు. ప్రతి సూపర్వైజర్, ఎన్యుమరేటర్ మీకు కేటాయించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్లని, అన్ని భవనాలను పూర్తి చేయాలి. ఏది వదిలి వేయలేదని, ఏది పునరావృతం కాలేదని, తుది సమీక్ష చేసుకోవాలని, ఏ కుటుంబం అయినా స్వీయ గణన చేసుకొని ఉంటే ఆ ఐడి తీసుకుని వివరాలను తనిఖీ చేసి ఆమోదించాలని మరియు ఏమైనా తప్పులు ఉంటే సవరించాలని తెలిపారు. మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఎనిమిరేటర్ హౌస్ లిస్టింగ్ బ్లాక్ మ్యాపును వాయువ్యం నుండి ఆగ్నేయముకు నెంబర్లు ఇచ్చి భౌతిక అమరిక పటం గీయవలనని మరియు ఈ మ్యాప్ ద్వారా అంచనా వేయబడిన భవనముల సంఖ్య మరియు గృహముల సంఖ్యను నమోదు చేయాలని, మొబైల్ యాప్ లో డేటాను తరచుగా సింక్ చేయాలని, ప్రతి సూపర్వైజర్ క్షేత్రస్థాయిలో అన్ని హౌస్ లిస్టింగ్ బ్లాక్ సరిహద్దులను తనిఖీ చేయాలని, ప్రతి ఎనిమిరేటర్ ప్రోగ్రెస్ ను పర్యవేక్షించాలని, ప్రతి ఎనిమిరేటర్ డేటాను సింక్ చేస్తున్నారని నిర్ధారించుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు సెన్సెస్ 2027 హెచ్ఎల్ఓ మొబైల్ యాప్ ఉపయోగించి డిజిటల్ పద్ధతిలో సమాచారంను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఏఎస్ఓ సాయి మాట్లాడుతూ మొదటి దశలో ఇండ్ల జాబితా, ఇండ్లగణన లో మొత్తం 34 ప్రశ్నలు మాత్రమే ఉండునని ఎటువంటి పత్రాలు చూపించనవసరం లేదని వాస్తవ జవాబులు చెబితే సరిపోతుందని తెలిపారు. ఈ శిక్షణలో జిల్లా ఫీల్డ్ ట్రైనర్స్ గా బి. జ్ఞానేశ్వర చారి, జల్లా విశ్వనాథం వ్యవహరించి ఎనిమిరేటర్ల, సూపర్వైజర్ల పాత్రలు, బాధ్యతలు, న్యాయపరమైన నిబంధనలు, హక్కులు, భవనం, గణన గృహములకు నెంబర్లు ఇచ్చుట మరియు అమరిక పటం తయారు చేయుట, ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రశ్నలు పూరించుటకు సూచనలు, స్వీయ గణన గురించి పూర్తి అవగాహనతో వివరించి శిక్షకులు ద్వారా రోల్ ప్లే చేయించడం జరిగింది. 12 రోజుల శిక్షణలో పాల్గొన్న 140 మంది కి తాసిల్దార్ కమిషనర్ శిక్షకుల అందరికీ జనాభా గణన 2027 కిట్స్, ఆర్డర్ కాపీలు, ఐడెంటి కార్డులను అందజేశారు.

# "పది" ఫలితాల్లో చాతకొండ హై స్కూల్ విద్యార్థి ప్రతిభ..

**- 562 మార్కులతో జిల్లాలో 9వ ర్యాంక్**

**లక్ష్మీ దేవిపల్లి, మే 5 ప్రభాతవార్త:**
మండలంలోని జెడ్పీహెచ్ఎస్ చాతకొండ విద్యార్థిని ఉప్పునూరి ప్రవిత జిల్లా 9వ ర్యాంకు సాధించింది. ఇటీవల ఫలితాలు ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో 600 మార్కులకు గాను 562 మార్కుల సాధించి జిల్లాలో తొమ్మిదో స్థానంలో నిలిచిన ఉప్పునూరి ప్రవితను మంగళవారం కలెక్టరేట్లో నిర్వహించినటువంటి ఎస్ఎస్సి ఫలితాల రివ్యూ సమావేశంలో జిల్లాలో మొదటి పది స్థానాల్లో నిలిచినటువంటి ఎస్ఎస్సి విద్యార్థిని విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారిని నాగలక్ష్మి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడి శంభో ప్రసాద్, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. చాతకొండ ప్రధానోపాధ్యాయులు పి.కృష్ణయ్య, పాఠశాల సిబ్బంది విద్యార్థిని ఉప్పునూరి ప్రవితని అభినందించారు.



## పదో తరగతి ఫలితాలపై డిఈఓ సమీక్ష...

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 5 ప్రభాతవార్త:**





ఏప్రియల్ 29న వెలువడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలపై జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్ష్మి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సంవత్సరం 12,727 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 11506 ఉత్తర్ణత సాధించి 90.58 సాందించారని, తక్కువ శాతం ఉత్తీర్ణత ప్రదానోపాద్యాయుల నుండి వివరణలు తీసుకున్నారు. జిల్లాలో తెలుగు సబ్జెకు లో ఫెయిల్ అయ్యారని సంబంధిత ప్రదానాపాద్యాయుల నుండి వివరణలు తీసుకున్నారు. వచ్చే సంవత్సరం నుండి ఒక ప్రణాళిక ప్రకారం సబ్జెకూ బోదిస్తూ 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి ఫైయిల్ అయిన విద్యార్థులకు రెమిడియల్ తరగతులు పాఠశాలల్లో నిర్వహించి విద్యార్థులందరూ జూన్ లో జరిగే సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాదించాలన్నారు. అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 11 నుండి పీఎం శ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంప్స్, అదేవిధంగా 12 నుండి ఎస్ఎస్సి రెమిడియల్ క్యాంప్స్, 14న జయశంకర్ బడిబాట 15న వైబ్రరీ డి, 16న ఆర్ట్స్, క్రాఫ్స్ కల్చరల్ పాఠశాలలో నిర్వహించాలన్నారు. జిల్లాలో టాప్ టెన్ మార్కులు సాదించిన విద్యార్థులను సన్మానించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ యస్ శంభుప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ యస్. మాదవరావు మండల విద్యాశాఖధికారులు, ప్రధానో పాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# పర్సనల్ మేనేజర్‌ను కలిసిన ఐఎన్టియూసి నాయకులు..

**రుద్రంపూర్, మే 5 ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ లో పర్సనల్ మేనేజర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎల్.తిరుపతి ను ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియూసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల బొకేతో సన్మానించడం జరిగింది. అనంతరం రజాక్ మాట్లాడుతూ... కార్మికులకు రావలసిన ప్రమోషన్స్ ఇంక్రిమెంట్స్ సకాలంలో ఇచ్చే విధంగా చూడాలని, కార్మికుల సంక్షేమం సమస్యల పరిష్కారం సంస్థ అభివృద్ధికి పరస్పర సహకారం అందే విధంగా చూడాలని, యాజమాన్యం, కార్మికుల సత్సంబంధాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివైపియం హరీష్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ మెంగని.అశోక్, పోశం శ్రీనివాస్, ఎం. కొమరయ్య, ట్రెజరర్ భీముడు, సీనియర్ నాయకులు జిదుల రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎం.డి.సత్తార్ పాషా, ఈ.మోహన్ రెడ్డి సిహెచ్ సంగగారావు(సాగర్) డి.శంకర్ బాబు, కే



కుమార్, ఐఎన్టియుసి నాయకులు కలవల శ్రీనివాస్, ఎస్డి.యాకుబుద్దీన్, సలిగంటి తిరుపతి, వల్లాల సాంబశివరావు, సాంబయ్య, రామ్మోహన్ రావు, బింగి.గోపాల్, కే నాగేశ్వరరావు, సీతారాం, షేక్. ఖాజా పాషా, లగ్గాల అజయ్, వేణుగోపాల్, సత్య శివరాం, బెంజిమెన్,కార్తీక్, కిషోర్, అరవింద్, నాయకులు, కార్యకర్తలు, ఆల్ కమిటీ మెంబర్స్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తమ పాలకవర్గాన్ని ఎన్నుకునే హక్కును కాలరాయొద్దు

**- టిపిసిఎస్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలోనే నిర్వహించాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

**పాల్వంచ టౌన్, మే 5 ప్రభాతవార్త:**
టిపిసిఎస్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలోనే నిర్వహించాలని, నామినేటెడ్ విధానం ద్వారా పాలకవర్గాలను నియమించాలనుకోవడం సరైంది కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మంగళవారం పాల్వంచ పట్టణంలోని కృతిక బ్యాంకెట్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (టిపిసిఎస్) ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, ఈ ఎన్నికల ద్వారానే జిల్లా స్థాయిలోని డీసీసీబీకి, రాష్ట్ర స్థాయిలోని టిజిక్యాబ్‌కు ప్రజాస్వామ్య పద్ధతిలో పాలకవర్గాల ఎంపిక జరగాలని ఆయన డిమాండ్ చేశారు. టిపిసిఎస్ లో సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యులుగా చేరిన రైతులకు, తమ ప్రతినిధులను ఎన్నుకునే ప్రాథమిక హక్కును ప్రభుత్వం తీసివేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు సార్లు పాలకవర్గాల పదవీకాలాన్ని పొడిగించిన ప్రభుత్వం, మూడోసారి కూడా పొడిగించాలని చూడటం, నామినేటెడ్ పద్ధతిని తీసుకురావడం సహకార వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు, టిపిసిఎస్‌ఖికు తక్షణమే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తక్షణమే మొండివైఖరి వీడి, పారదర్శకంగా ఎన్నికలు జరిపి రైతులకు మేలు చేయాలని సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ముత్యాల విశ్వనాథం, సారెడ్డి పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, కె సారయ్య, సలిగంటి శ్రీను, మున్నా లక్ష్మీ కుమారి, అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కమటం వెంకటేశ్వర్లు, భాస్కర్, భూక్యా దాసురు, ఉప్పుశెట్టి రాహుల్, ముప్వ వెంకటేశ్వర్లు, ఫహీం, శంకర్, బంధం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.







**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కరెంటు కోతలపై బీఆర్ఎస్ ధర్నా

**పాల్వంచ టౌన్, మే 05, ప్రభాతవార్త:**




పట్టణం,పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న కరెంటు కోతలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు విద్యుత్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ హయాంలో కే. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని, రైతులు, వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత రోజుకు పలుమార్లు కరెంటు కోతలు విధించడం వల్ల రైతులు,వ్యాపారులు,సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పాల్వంచలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఉన్నప్పటికీ తరచుగా కోతలు విధించడం అన్యాయమని,వెంటనే నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు,కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి,ముత్యాల ప్రవీణ్,కార్పొరేటర్లు గుగులోత్ రాంబాబు,గుణ చరిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం అమలుపై మండల స్థాయి సమీక్ష

**పాల్వంచ టౌన్, మే 05, ప్రభాతవార్త:**



మండలంలో ఉపాధి హామీ పథకం అమలుపై మంగళవారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. నారాయణ అధ్యక్షత వహించారు.సమావేశంలో ఎన్ఎంఎంఎస్ హాజరు 100 శాతం అమలు చేయాలని, కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించాలని,పని ప్రదేశాల్లో అవసరమైన మోలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.అలాగే మస్టర్ రోల్స్‌ను సక్రమంగా నిర్వహించడం,పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం,లేబర్ మొబిలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.క్షేత్రస్థాయి సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు పని ప్రదేశాల్లో తప్పనిసరిగా పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అబ్జర్వర్ ఖాదర్,ఏపీఓ రఘుపతి,ఎంపీఓ చెన్నకేశవులు,ఈసీ పుల్లయ్యతో పాటు సర్పంచులు,కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా దీర్ఘకాలిక కిడ్నీ, నెఫ్రాలజీ, గుండె సంబంధిత చికిత్స

## - యశోద హాస్పిటల్ డాక్టర్ వీరమనేని చేతన్

**ఖమ్మం వైద్య విభాగం, మే 5(ప్రభాతవార్త):**

హైదరాబాద్ మలక్ పేట్ యశోద హాస్పిటల్ వైద్యులు దీర్ఘకాలిక కిడ్నీ,నెఫ్రాలజీ,గుండె సంబంధిత చికిత్స విజయవంతంగా నిర్వహించామని డాక్టర్. వీరమనేని చేతన్ అన్నారు.మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చేతన్ వీరమనేని మాట్లాడుతూ... ఇటీవలే ఖమ్మం జిల్లాకు చెందిన శ్రీమతి కోతపల్లి మంగమ్మ డయాబెటిక్,హైపర్టెన్షన్ ఉన్న రోగి,తీవ్రమైన స్థితిలో ఆస్పత్రిలో చేరారన్నారు.ఆమెకు కమ్యూనిటీ అక్వైర్డ్ న్యూమోనియా తో పాటు సెప్టిక్ షాక్,మల్టీ ఆర్గన్ డిస్ఫంక్షన్ ఉన్నట్లు నిర్ధారణ అయింది . కాళ్లలో వాపు,తీవ్ర శ్వాస ఇబ్బంది, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలతో వచ్చారన్నారు.ఇది కిడ్నీ పనితీరు అకస్మికంగా దెబ్బతిన్నట్లు సూచించింది. అక్యూట్ కిడ్నీ ఇంజరి అనేది తీవ్రమైన మరియు ప్రాణాపాయ స్థితికి దారితీసే వ్యాధని ఇది ఎక్కువగా తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, ముఖ్యంగా సెప్సిస్లో కలిసి కనిపిస్తుందన్నారు.ఇన్ఫెక్షన్ సెప్టిక్ షాక్ గా మారితే,మల్టీ ఆర్గన్ డిస్ఫంక్షన్ సిండ్రోమ్ ఏర్పడి కిడ్నీలు సహా ముఖ్య అవయవాలపై ప్రభావం చూపుతుందని ప్రారంభ దశలో గుర్తించి సరైన చికిత్స అందిస్తే ఇది నియంత్రించవచ్చుని అన్నారు.అలస్యమైతే అవయవ వైఫల్యం పెరిగి, డయాలిసిస్పై ఆధారపడే పరిస్థితి లేదా మరణానికి కూడా దారితీసే ప్రమాదం ఉంటుంది.డెసిల్ రిప్లేస్ మెంట్ థెరపీ నిర్వహించి, అనంతరం 2 సార్లు స్లీడ్ డయాలిసిస్ చేసామన్నారు.శ్వాస సంబంధిత చికిత్స ఊపిరితిత్తుల చుట్టూ చేరిన నీరు,నిమోనియా ఇన్ఫెక్షను శక్తివంతమైన




యాంటీబయోటిక్స్ ద్వారా అదుపులోకి వచ్చింది.గుండె పనితీరు పర్యవేక్షణ అక్యూట్ డీ కంపెన్సేటెడ్ హార్ట్ ఫెయిల్యూర్ కు చికిత్స అందించామన్నారు. సంక్లిష్ట లక్షణాల నియంత్రణ మూత్రంలో రక్తం పడటం , హిమాచూరియా,హిమోప్టైసిస్ వంటి క్లిష్టమైన సమస్యలకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక చికిత్స చేసి నయం చేశామని పేర్కొన్నారు.ఈ కేసులో మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక నెఫ్రాలజీ సేవలు, ఖచ్చితమైన నిర్ధారణ సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో పాటు ఊపిరితిత్తులు,గుండెకు సంబంధించిన సంక్లిష్ట సమస్యలను సకాలంలో గుర్తించి సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా అత్యవసర పరిస్థితులను కూడా విజయవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని ఆసుపత్రి చాటిచెప్పిందని అత్యాధునిక డయాలిసిస్ సదుపాయాలు , నిపుణులైన వైద్య బృందం ఈ విజయానికి కీలకంగా నిలిచాయి అని పేర్కొన్నారు .




# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం మే 5, ప్రభాతవార్త:**



నెలవారి తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

## - గ్రానైట్ ట్రేడర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ పాషా

**ఖమ్మం అర్బన్, మే5(ప్రభాతవార్త):**

అన్ని దానాల కన్నా అన్నదానం మిగ్రానైట్ ట్రేడర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్,వైస్ ప్రెసిడెంట్ పాషా అన్నారు. మంగళవారం ఇరువురి పుట్టినరోజు సందర్భంగా వివిధ అనాథ ఆశ్రమాలకు 4క్వింటాల బియ్యం బస్తాలను అందించారు.గౌరవ సలహాదారుల అదాలత్ నరేంద్ర సలహాలు సూచనల మేరకు అధ్యక్షులు కిషన్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఇద్దరు వ్యక్తులు జన్మదిన సందర్భంగా గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ పాషాకి ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆఫీస్ దగ్గర ఇద్దరికీ ఘనంగా శాలువతో సత్కారం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న



సభ్యులు గౌరవ సలహాదారుల వెంపటి వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్ భద్రం మరో వైస్ ప్రెసిడెంట్ గిరి, ట్రెజరర్ సైదులు సెక్రటరీ జానీ జాయింట్ సెక్రెటరీ నరసింహారావు హనుమంతు రామ్మూర్తి మాజీ ట్రెజరర్ నవీన్ ఈసీ మెంబర్స్ వడ్లకొండ శీను వెంకటేష్ శ్రీకాంత్ ఫయాజ్ అంజి దిలీప్ దుర్గారావు వీరబాబు రాంబాబు జి రమేష్ అన్వర్ పాషా కార్తీక్ రమేష్ బాబు లక్ష్మణ్ పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల్లో స్పాట్ కౌన్సిలింగ్

## - ఈ నెల 16న బాలురకు, 18న బాలికలకు అడ్మిషన్లు

## - భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ వెల్లడి

**భద్రాచలం,ప్రభాతవార్త :**



భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాల పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరంఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల 10వ తరగతి (2025-26) పూర్తి చేసుకున్న అర్హులైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కౌన్సిలింగ్ ప్రక్రియను బాలురకు, బాలికలకు వేర్వేరు తేదీల్లో నిర్వహించనున్నారు. మొదట బాలుర కౌన్సిలింగ్ (16.05.2026, శనివారం) ఆర్జెసి దమ్ముపేట: సీఈసీ, కిన్నెరసాని డ్యాం సైడ్: సీఈసీ, ఏటి, ఈటి,గుండాల,కృష్ణ సాగర్: ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసి,యుఆర్జెసి సింగరేణి, తిరుమలాయపాలెం: ఎంపీసీ, బైపీసీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా బాలికల కౌన్సిలింగ్ (తేదీ: 18.05.2026, సోమవారం) ఆర్ జె సి భద్రాచలం: సీఈసీ, పిఎస్టీటీ, ఎంపీసీ, ఏటి, సిఎస్, ఏటి, సుదిమళ్ళ, అంకంపాలెం: ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసి, అన్నపురెడ్డిపల్లి: సీఈసీ, హెచ్ఈసి,యు ఆర్ జె సి మణుగూరు, కొత్తగూడెం వైరా: ఎంపీసీ, బైపీసీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గిరిజన గురుకుల పాఠశాల (బాలికలు), భద్రాచలం నందు కేటాయించిన తేదీల్లో ఉదయం 9:00 గంటలలోపు అభ్యర్థులు హాజరుకావాలని, ఆసక్తి గల విద్యార్థులు తమ వెంట తప్పనిసరిగా ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకురావాల్సి ఉంటుందని వివరించారు. గిరిజన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదావకాశాన్ని అర్హులైన అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఈ ప్రకటన ద్వారా కోరారు.

# టిడిపి రాష్ట్ర నేతలకు ఘన సన్మానం

**ఖమ్మం అర్బన్, మే5(ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులకు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుల ఘనంగా సన్మానించారు.మంగళవారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో ఇటీవల టీడీపీ తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు గా ఎన్నికైన అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు ని ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జిల్లా కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం రామనాథం మాట్లాడుతూ పార్టీకి వీర అభిమానిగా బాబు ఆదేశాల మేరకు పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ జిల్లా నేతలకు దిశ నిర్దేశించి పార్టీకి లోబడి నమ్మకంతో పని చేసినందుకు చంద్రబాబు అభినందించి మరల మరోసారి అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు కు పదవులు



అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్, కాపా కృష్ణ మోహన్, చెరుకూరి చలపతి, సామ భూపాల్ రెడ్డి, దుర్గా ప్రసాద్, గడిపుడి వెంకటేశ్వరరావు, నల్లమోతు సత్యనారాయణ, అశ్విని కుమార్, తదితరులు ఉన్నారు.

# భద్రాచలంలో భారీగా హషీష్ ఆయిల్ పట్టివేత

## - ఇద్దరు అరెస్ట్, కారు స్వాధీనం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలంలో పోలీసులు భారీగా గంజాయి లిక్విడ్ (హషీష్ ఆయిల్)ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా కారులో తరలిస్తున్న సుమారు రూ. 12లక్షల 50 వేల విలువైన ఒక కేజీ గంజాయి లిక్విడ్‌ను భద్రాచలం వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం... భద్రాచలం పట్టణంలోని ఆర్టీఏ చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై శ్యాంప్రసాద్ సోమవారం సాయంత్రం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా వచ్చిన ఒక కారును ఆపి సోదా చేయగా, అందులో గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న కేజీ హషీష్ లిక్విడ్ బయటపడింది. దీంతో పోలీసులు ఆ లిక్విడ్‌తో పాటు రవాణాకు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. పట్టుబడిన నిందితులు నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరుకు చెందిన నిరిడి సాయిరాం, కందాల కేశవులుగా గుర్తించడం జరిగిందని, వీరు ఈ హషీష్ లిక్విడ్‌ను ఒడిస్సాలోని కలిమెల ప్రాంతం నుండి తెలంగాణలోని నాగర్‌కర్నూల్‌కు తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు. ఈ మేరకు భద్రాచలం పోలీసులు




కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారని, దీని వెనుక ఇంకా ఎవరెవరి హస్తం ఉందనే కోణంలో దర్యాప్తు వేగవంతం చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో భద్రాచలం సీఐ నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టీవీకే చీఫ్ జోసెఫ్ విజయ్ చిత్రపటానికి పాలాభిషేకం

**- భారతదేశ అధ్యాయంలో నవ చరిత్ర లిఖించిన విజయ్**

**- అశ్వాపురం అంబేద్కర్ యువజన సంఘం**



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 05:**
అశ్వాపురం మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ కూడలిలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం వెలువడిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు టీ వి కే అధినేత జోసెఫ్ విజయ్ దళపతి ముఖ్యమంత్రి పీఠం దక్కించుకున్న సందర్భంగా మండలంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ సంఘం నాయకులు విజయ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. భారతదేశ అధ్యాయంలో విజయ్ నవ చరిత్ర లిఖించి నవ శకానికి నాంది పలికాడన్నారు. అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కులాలు, మతాలు, ప్రాంతాలు మరీ ముఖ్యంగా భాషా బేధాలా ఆధిపత్యంతో దీర్ఘకాలంగా అతలాకుతలం అవుతున్న తమిళనాడు రాజకీయాలపై జెన్ జెడ్ తరం తమ ముద్ర వేసిందని, కొన్ని దశాబ్దాల తర్వాత సినీ నటుడు విజయ్ తమిళనాడు రాజకీయాల్లోని ద్రవిడ ఆధిపత్యాన్ని చేదించారన్నారు. ఒక ఆటో డ్రైవర్, కార్ డ్రైవర్ కుమారుడుకి అసెంబ్లీ టిక్కెట్లు ఇచ్చి గొప్ప నిర్ణయం తీసుకొని వాళ్ళను అసెంబ్లీ కి పంపిన ఘనత ఒక్క విజయ్ కి మాత్రమే దక్కుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో...అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు చుంచు రామ మూర్తి, కోశాధికారి గద్దల రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ, ఆర్గనైజర్ చెట్టి సురేష్, మీడియా విభాగం అధ్యక్షులు జూపెల్లి కిరణ్, సంయుక్త కార్యదర్శి చుంచు ప్రవీణ్, మేకల అంజిబాబు, కొమ్ము రాంబాబు, మిరియాల బాలకృష్ణ, నంద్రు జానకిరామ్, వెంకటేశ్వర్లు, మందా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## చెరువుల మట్టి ఉచితంగా తీసుకెళ్లవచ్చు

**- ఏఈ నరేష్**

**పినపాక, ప్రభాతవార్త, మే 05:**
రాష్ట్రంలోని చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో చెరువుల్లో పేరుకుపోయిన సారవంతమైన మట్టిని రైతులు తమ వ్యవసాయ పొలాలకు ఉచితంగా తరలించుకోవచ్చని నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఏఈ నరేష్ తెలిపారు. చెరువుల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించడం వల్ల చెరువుల లోతు పెరగడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. సారవంతమైన మట్టి వ్యవసాయ భూముల ఉత్పాదకతను పెంచడంలో రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. మట్టిని తీసుకెళ్లాలనుకునే రైతులు తప్పనిసరిగా మండల నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ కార్యాలయంలో ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు. వాణిజ్య అవసరాల కోసం మట్టి తరలించాలనుకునేవారు ప్రభుత్వ నిర్ణయించిన రుసుము చెల్లించి సంబంధిత అనుమతులు తీసుకున్న తర్వాత మాత్రమే మట్టి తరలించాలన్నారు. అనుమతులు లేకుండా చెరువుల నుంచి మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రైతులు, వ్యాపారులు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకుని మాత్రమే మట్టి తరలించాల్సిందిగా ఏఈ నరేష్ సూచించారు.

## ఉపాధి హామీ పనుల్లో కూలీల హాజరు పెంచాలి: ఎంపీడీవో సంకీర్త్





**పినపాక, ప్రభాతవార్త, మే 05:**
ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే కార్మికుల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఎంపీడీవో సంకీర్త్ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ సెక్రటరీలతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల వారీగా పనుల్లో పాల్గొనేవారి హాజరు తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలు, పనుల ప్రగతి, కార్మికులకు చెల్లింపులు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి, అర్హులైన కార్మికులను ఎక్కువగా భాగస్వామ్యం చేయాలని ఎంపీడీవో సూచించారు. గ్రామ స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. సమావేశానికి డీఎల్పీఓ సుధీర్ కుమార్, ప్రత్యేక అధికారి తాతారావు హాజరైయ్యారు. సమావేశంలో ఉపాధి హామీ పనుల మెరుగుదలకు కార్యాచరణ రూపొందించారు. సమావేశంలోఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో అధికారులు పాల్గొన్నారు.

## రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయండి

**మల్లంపల్లి మండల బిఆర్ఎస్ నాయకుడు మొర్రిరాజు యాదవ్**

**మల్లంపల్లి, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించనున్న రైతుసంగ్రామ సదస్సు ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మల్లంపల్లి మండల మాజీ యువ అధ్యక్షుడు మొర్రిరాజు యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ రైతులకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా, ఇప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో రైతుల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని, రైతు డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ఇంకా రుణమాఫీ అందని రైతులు ఉన్నారని, కౌలు రైతులను గుర్తించి రైతుబంధు ఇస్తామని చెప్పినా ఆ హామీ కూడా నెరవేర్చలేదన్నారు. రైతులు ఎరువుల కొరతతో ఇబ్బందులు పడిన పరిస్థితి నుంచి ఇప్పుడూ ధాన్యం అమ్ముకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పండించిన పంటకు సరైన ధర లేక దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతుల పరిస్థితి దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేసి దళారులకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా కల్లాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, రేపటి రైతుసంగ్రామ సదస్సు దానికి నాంది అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మాజీ టౌన్ ప్రెసిడెంట్ బీదర సంతోష్, మూడో వార్డ్ సభ్యుడు ఎండి పాషా, జిల్లా యువజన నాయకుడు మహమ్మద్ చోటు తదితరులు పాల్గొన్నారు



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 05:**
అశ్వాపురం మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సుమారు లక్ష రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నేరుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించే ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, హరి, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11, 12, 13 తేదీల్లో అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలు

**- సిపిఐ (ఎం.ఎల్ )నేత ఆర్ మధుసూదన్ రెడ్డి**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 05:**
ఈనెల 11, 12, 13 తేదీల్లో ఇల్లందులో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి రైతుల కు పిలుపు నిచ్చారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరుల తో మాట్లాడారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వ్యతిరేకంగా ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నెట్ మీద పంచు...జిల్లా స్థాయికి ఛాన్స్.

**పసర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ : పసర ఎస్. ఐ. తాజుద్దీన్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలంలో పసరపోలీస్ స్టేషన్ పరిధిలో 6.7.8. తేదీలలో క్రీడాకారులు రిజిస్టర్ నమోదు చేసుకోవాలని, మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ 11.12.13 నిర్వహించనున్నట్లు పోలీస్ అధికారులు ఎస్. ఐ. తాజుద్దీన్ తెలిపారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో, పసర సి.ఐ. దయాకర్ పర్యవేక్షణలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ, యువతకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వం పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంచుతాయని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు తమ పేర్లను పస్రా పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన మొదటి రెండు జట్లకు జిల్లా స్థాయిలో ఆడే అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం మరియు పోలీస్ శాఖతో సత్సంబంధాలు పెంపొం దించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని వెల్లడించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## - ఒకే వేదికపై కలిసిన చిన్ననాటి మిత్రులు

ఇల్లందు, మే 5, ప్రభాతవార్త:





మండలంలోని చెన్నంగుల గడ్డ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో 200304వ సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మంగళవారం అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించారు. పాఠశాలలో గడిపిన అప్పటి జ్ఞాపకాలను ఒకరినొకరు గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ మోకాళ్ళ తిరుమలరావు మాట్లాడుతూ ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులందరూ మరల ఒకే వేదికపై కలవడం సంతోషకరమన్నారు. విద్యార్థులు విద్యను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థులు వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలిచి కన్న తల్లిదండ్రులు, పుట్టిన ఊరు, విద్య నేర్పిన గురువులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో గురువులు నేర్పిన పాఠాలను అర్థం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి నామా నాయక్, హెచ్ యం ముత్తయ్య, ఉపాధ్యాయులు భీముడు, అంజయ్య, పురుషోత్తం, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు బి బాల, ఎల్ హరిలాల్, డి దేవేందర్, బి రమేష్, బి సురేష్, బి రవీందర్, అర్జున్, రవీందర్, వెంకటేశ్వర్లు, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటలపై రైతులు దృష్టి సారించాలి

ఇల్లందు, మే 5, ప్రభాతవార్త:



రైతులు ఆయిల్ పామ్ పంటలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు సూచించారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని సుదిమళ్ల రైతు వేదికలో ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై నియోజకవర్గస్థాయి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధికంగా వంట నూనె దిగుబడి నిచ్చే పంటల్లో ఆయిల్ ఫామ్ చాలా ప్రధానమైందని, ఒక ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో మూడు ఎకరాల ఆయిల్ ఫామ్ పంట చేపట్టవచ్చని పేర్కొన్నారు. ఇల్లందు మండలంలో ప్రధానంగా పండించే మొక్కజొన్న పంటకు బదులుగా ప్రతి ఒక్క రైతు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు ఒక ఎకరాకు 57 మొక్కలు అవసరమవుతాయని, 60 సెంటి మీటర్ల పొడవు, 60 సెంటీమీటర్ల వెడల్పు, 60 సెంటీమీటర్ల లోతు పరిమాణంతో గుంతలు తీసి మొక్కలు నాటుకోవచ్చని సూచించారు. మొక్కల మెయింటెనెన్స్, అంతర్ పంటలకు ఎకరానికి రూ. 4200 చొప్పున రైతు ఖాతాలో జమ చేయబడుతుందని పేర్కొన్నారు. ఎకరానికి సరాసరి 810 టన్నుల గెలల ఉత్పత్తిని దిగుబడి చేసుకోవచ్చని, ఒక టన్ను సుమారుగా రూ. 23,500 ఉంటుందని, నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, సహాయ వ్యవసాయ సంచాలకులు జీ లాల్ చంద్, ఇల్లందు, టేకులపల్లి మండల వ్యవసాయ అధికారులు పీ సతీష్, ఎన్ అన్నపూర్ణ, ఎంపీడీఓ ధన్ సింగ్, హార్టికల్చర్ అధికారి స్రవంతి, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్, ఇల్లందు, టేకులపల్లి వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆత్మ సిబ్బంది, గోద్రెజ్, ఆయిల్ ఫీడ్ కంపెనీ బాధ్యులు, ఇల్లెందు, టేకులపల్లి మండలాల ఉత్తమ రైతులు, రైతులు పాల్గొన్నారు.

# ఇల్లందులో టీజీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ తొలి మహాసభ

## - ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక

ఇల్లందు అర్బన్, మే 5, ప్రభాతవార్త:



ఇల్లందు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో టీజీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఇల్లందు డిపో తొలి మహాసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ మహాసభలో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా క్రాంతి కుమార్ (కండక్టర్), డిపో కార్యదర్శిగా యు. ఎల్లేశ్వరరావు (కండక్టర్), వైస్ ప్రెసిడెంట్‌గా మోహినుద్దీన్ (డ్రైవర్), ఖజాంచిగా పద్మావతి (కండక్టర్) ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శిగా అక్కమ్మ (కండక్టర్)ను, సహాయ కార్యదర్శులుగా నూరుపాషా, కిరణ్ కుమార్ (కండక్టర్లు)ను ఎన్నుకున్నారు. అదనంగా సంపత్, ఉపేందర్‌లను వైస్ ప్రెసిడెంట్లుగా నియమించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పి. అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్. నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. అరుణకుమారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.ఆర్.సి. రావు హాజరయ్యారు. అలాగే ఖమ్మం రీజియన్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి పిల్లి రమేష్ కూడా పాల్గొన్నారు. మహాసభలో కార్మికుల హక్కులు, సంక్షేమం సంస్థ బలోపేతంపై చర్చలు జరిపారు.

# ఐటీసీ చరిత్రలో ప్రతిపక్ష యూనియన్ తొలిసారి నిరసన గళం

## - ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో టిఎన్టియుసి దిష్టిబొమ్మ దగ్ధం
## - 14వ వేతన ఒప్పందంపై కార్మికుల ఆగ్రహం
## - మిత్రపక్షాల నిరసనలపై పోలీసుల చర్యలు

సారపాక, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలోని ఐటీసీ పీఎస్పీడీ యూనిట్‌లో 14వ వేతన ఒప్పందంపై ఐటీసీలో తొలిసారి ప్రతిపక్ష యూనియన్ ఆధ్వర్యంలో నిరసనగళంతో మంగళవారం హోరెత్తింది. ఈ ఒప్పందం కార్మికులకు అన్యాయం చేస్తోందని ఆరోపిస్తూ ఐఎన్‌టీయూసీ నాయకులు సంస్థ గేటు ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకులు మాట్లాడుతూ, 14వ వేతన ఒప్పందం కార్మికులకు భవిష్యత్తును దెబ్బతీసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం, టీఎన్‌టీయూసీ కలిసి కార్మికుల ప్రయోజనాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. నిరసన కార్యక్రమం సందర్భంగా నినాదాలు చేస్తున్న మిత్రపక్షాల నాయకులను పోలీసుల సహాయంతో అక్రమంగా అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ చర్యలను వారు తీవ్రంగా ఖండించారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని, వారి సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అరెస్టులతో తమ ఉద్యమాన్ని అణచలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మిత్రపక్షాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



ఈనెల 11 మరియు 12 తేదీలలో వెంకటాపూర్ మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఎస్సై చల్ల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటాపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు సంబం ధించిన వాలీబాల్ క్రీడాకారులు తమ యొక్క జట్లను మీ యొక్క గ్రామ పోలీసు అధికారి ద్వారా లేదా నేరుగా ఎస్ఐ వెంకటాపూర్ దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మండల స్థాయిలో గెలుపొందినటువంటి ప్రథమ మరియు ద్వితీయ జట్లకు బహుమతి ప్రధానం చేసి ఈ రెండు జట్లను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందనీ అన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన జట్లకు జిల్లా ఎస్పీ ద్వారా ప్రథమ మరియు ద్వితీయ బహుమతి ప్రధానం చేస్తారని పేర్కొన్నారు. వెంకటాపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి వివిధ గ్రామాల యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని మీ యొక్క జట్ల వివరాలు నమోదు చేసుకోవడం కోసం వెంకటాపూర్ ఎస్సై ఫోన్ నెంబర్ 8 7 1 2 6 7 0 0 8 3 నెంబర్ కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎస్ఐ కోరారు.

# ధాన్యం కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అవకతవకలు

## .సీపీఎం నాయకులు సూడి కృష్ణారెడ్డి.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా అదనపు కలెక్టర్‌ను, సిపిఎం పార్టీ నాయకులు కలిసి కలిసి ధాన్యం కొనుగోళులలో అవకతవకలు జరుగు తున్నాయని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ,ఐకేపీ కేంద్రాల్లో క్వింటా ధాన్యానికి 3 నుంచి 6 కిలోల వరకు మిల్లర్లు కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు కొనుగోలు చేసిన ధాన్యానికి రసీదులు ఇవ్వడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. కటింగ్ పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే అక్రమ కటింగ్‌ను నిలిపివేసి, రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ, తాలు లేకుంటే కటింగ్ చేయవద్దని సూచించారు. రసీదులు ఇవ్వకుండా ధాన్యం తీసుకోవడం చట్టవిరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరవ్వాలి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** మండలంలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన స్వయం ఉపాధి లోన్ ల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈనెల ఏడో తారీఖు గురువారం రోజున ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు హాజరు కావాలని ఎంపీడీవో మూడ్ రాజు తెలిపారు. టీ ఎస్ ఓ బి ఎం ఎస్ వెబ్ సైట్ నందు ఆన్లైన్ లో నమోదు చేసిన జతపరిచిన దరఖాస్తుదారులకు ఆయా బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో మండల స్థాయి లెవెల్ కమిటీ ద్వారా జాయింట్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తెలిపారు. అభ్యర్థులు లోన్ కి సంబంధించిన పత్రములతో ఎంపీడీవో కార్యాలయంలో హాజరు కావాలని కోరారు.

# తల్లాడ సొసైటీ చైర్మన్‌గా రెడ్డెం వీరమోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

## తల్లాడ సొసైటీ చైర్మన్‌గా రెడ్డెం వీరమోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**తల్లాడ, మే 05, ప్రభాతవార్త**

తల్లాడ సొసైటీ చైర్మన్‌గా రెడ్డెం వీరమోహన్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సొసైటి పాలకవర్గాలను ప్రభుత్వం రద్దు చేసి, స్పెషలాఫీసర్లను నియమించడంతో కొందరు సొసైటి చైర్మన్లు సొసైటీలకు ఎన్నికలైనా నిర్వహించాలని లేని పక్షంలో తమనే కొనసాగించాలని స్పెషలాఫీసర్ల పాలనతో సొసైటీ వ్యవస్థ దెబ్బతింటుందని కోర్టును ఆశ్రయించడంతో కోర్టు కూడా చైర్మన్‌లకు మద్దతుగా తీర్పు ఇవ్వడంతో చైర్మన్‌గా వీరమోహన్‌రెడ్డి తన అనుచరులు కలిసి సొసైటీ కార్యాలయానికి తరలివచ్చారు. ఈ



కార్యక్రమంలో సీఈఓ జంపాల వెంకట రమణ, స్పెషలాఫీసర్, సిబ్బంది పాల్గొన్నారు.

**ద్విచక్ర వాహనాలతో ర్యాలీ..**

సొసైటి చైర్మన్లకు ప్రభుత్వం తిరిగి పాత కమిటీలనే కొనసాగాలని ఉత్తర్వులు పేర్కొనడంతో వీర మోహన్‌రెడ్డి ఇంటి వద్ద నుండి ద్విచక్ర వాహనాల ర్యాలీతో సొసైటీ కార్యాలయానికి చేరుకున్నారు. ర్యాలీలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఉప



సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి అగ్రభాగాన నిలిచారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి సొసైటి చైర్మన్‌గా తిరిగి పాత వారినే కొనసాగించడంతో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా నినాదాలు చేసుకుంటూ కార్యాలయానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటలాల్, రుద్రాక్ష బ్రహ్మం, జమలయ్య, కోడూరి వీరకృష్ణ, దిరిశాల నాగేశ్వరరావు, పద్దం కోటిరెడ్డి, గుండ్ల నాగయ్యలు పాల్గొన్నారు.

## ఎంపి రేణుకా చౌదరి ను కలిసిన గుర్రం, మానుకొండ



**తల్లాడ, మే 05, ప్రభాతవార్త**

మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంట్ సభ్యురాలు రేణుకా చౌదరి ని పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు, ఖమ్మం మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ మానుకోట రాధా కిషోర్‌లు కలిశారు. మంగళవారం హైద్రాబాద్ లోని ఆమె స్వగృహంలో కలిసి పినపాక గ్రామపంచాయితీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు వాగ్దానాలు చేయడం జరిగిందని, వాటి అమలుకు నిధులు మంజూరు చేయాలని కోరగా ఆమె ప్రతిపాదనలు సిద్ధం చేసి, తమకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెబోయిన నరసింహారావు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలి: నాగాంజలి




**తల్లాడ, మే 05, ప్రభాతవార్త**

వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని శాస్త్రవేత్త డాక్టర్ కె.నాగాంజలి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని మల్లారం గ్రామంలో పంటల సాగుపై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు శాస్త్రీయ పద్ధతులతో పంట దిగుబడి పెంచుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త టి. శ్రావణ్ కుమార్, సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, పంచాయితీ కార్యదర్శి షేక్ సిద్ధిఖ్ మియా, ఏఈఓలు పి. సాయి కుమార్, పి.శ్రీనివాసరావు, వి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత ఫలితాలకు చిరునామా ఎస్. ఎస్. ఎన్. ఎం పాఠశాల.

**రాజాపేట, మే 5 ప్రభాతవార్త**

రఘునాధపురం ఎస్. ఎస్. ఎన్. ఎం. పాఠశాల తన ఉనికిని చాటుకుంటూ అత్యద్భుత ఫలితాలు సాధిస్తూ వస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభం నుండే ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్ పక్కా ప్రణాళికను రూపొందిం చారు. ఈ విద్యా సంవత్సరంలో 6వ, తరగతి విద్యార్థులకు ప్రారంభ పరీక్షను అన్ని సబ్జెక్టులతో విర్వహించి వారని గ్రూపులుగా విభజించి చదువులో వెనుకబడిన విద్యార్థులకు నాటి నుంచి రెమి జియల్ టీచింగ్ ప్రారంభించారు. బాసటగా అంకిత భావం గల ఉపాధ్యాయులు నిలిచి వారి బాధ్యతను నూటికి నూరు శాతం నిర్వర్తించారు. భాషోపాధ్యాయులు వివిధ భాషపైన తెలుగు, హిందీ, ఆంగ్లం లలో చదవడం , రాయడం పై ప్ర శ్రద్ధ చూపి విద్యార్థుల చేత రాతపై ప్రత్యేక తర్ఫీదును ప్రత్యేక అందించారు. గణిత ఉపాధ్యాయులు విద్యార్థుల తార్కిక ఆలోచనను పెంపొందింపజేస్తూ కఠినమైన గణితాన్ని అత్యంత సులువుగా అవగాహన కల్పించడంలో సఫ లీకృతువైనారు శాస్త్రీయ వైఖరిని పెంపొందిం చడంలో విజ్ఞాన శాస్త ఉపాధ్యాయులు ఆధునిక ప్రయోగశాలను నిరంతరం ఉపయోజను విద్యార్థు లలో విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచిని పెంపొం దిస్తూ ఉన్నారు.సామాజిక శాస్త్ర ఉపాధ్యాయులు సాంఘీక్ శాస్త్రాన్ని అందులో గల పలు అంశాలను సమకాలిన అంశాలతో జోడిస్తూ సామాజిక శాస్త్రాలపై విద్యార్థులకు మరిత అవగాహన కల్పిస్తూ ఉన్నారు. క్రీడల పై ప్రత్సే క శ్రద్ధ అరోగ్య వంతమైన శరీరంలోనే ఆరోధవంతమైన మునస్సు ఉంటుంది అనే నానుడిని ఋజువు చేస్తూ వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడ లలో విద్యార్థులకు తర్ఫీదును ఇస్తూ విద్యార్థులతో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ ఉన్నారు. విద్యార్థులతో వస్తలాఘవ నైపుణ్యాన్ని వృద్ధి చేసేందుకు, సృజానత్మకతను పెంపొందించుటకు కుట్లు, అల్లికల పై ఫల ప్రదమైన క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్స్ శిక్షణ అందిస్తూఉన్నారు. వారాంతం ఈ విషయాలన్నింటినీ ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్ సమీక్షిస్తూ తగిన సూచనలను అందిస్తూ, ప్రతి మాసం జరిగే పి. టి. ఎం.లో విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లల ప్రగతిని నివేదిస్తూ ఉండడం విశేషం. ప్రధానోపాధ్యా యుల నిరంతర పర్యవేక్షణలో ఎస్ ఎస్ సి మార్చి / ఏప్రిల్ 2026 ఫలితాలలో 61 మంది విద్యార్థులకు 61 మంది ఉత్తర్లులై పాఠశాలకు 100 , ఫలితాలు అందించారు. ఈ ఫలితాలలో కె. ప్రజ్యల్ 569 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిల్వగా జిల్లా స్థాయిలో 5వ స్థానం పొందాడు. అలా మండల స్థాయి13, 35, 52, 73, 85, 10 జిల్లా స్థాయిలో కవ, 10వ స్థానాలను సాధించారు. మార్కుల పరంగా చూస్తే రఘునాధపురం పాఠశాల విద్యాదులలో 11 మంది 550, ఆపై ఖిఖి 30 మంది 500 మార్కుల పైగా, 58 మంది 400 మార్కులు దాటడం ప్రత్యేకం. ఇదే పాఠశాల నుంచి, ముగ్గురు విద్యార్థులు ప్రొవిజినల్ సెలెక్షన్ లిస్టులో ఉండడం విశేషం. సాంస్క ృతిక కార్యక్ర మాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో ఈ పాఠశాలది ఒక ప్రత్యేక స్థానంగా చెప్పవచ్చు.

## మీసేవ ఆపరేటర్లు ఆదుకోవాలి

**చిలుకూరు, మే 5 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని బస్టాండు సెంటర్లో రెండు రోజుల క్రితం జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన మీసేవ ఆపరేటర్ యాజమాని రేపాల చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆదుకోవాలని గిలీవీతి జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గొట్టిపర్తి శ్రీకాంత్, మండవ వీరబాబు లు కోరారు, మంగళవారం రేపాల చంద్రశేఖర్ మీసేవ కేంద్రాన్ని పరిశీలించారు, ప్రమాద తీరును, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు,



మీసేవ యజమానికి మీసేవ ఆపరేటర్లు అండగా ఉంటారని తెలిపారు, ప్రభుత్వ అధికారులు స్పందించి చంద్రశేఖర కు బాసటగా నిలవాలని కోరారు, వారి వెంట మీసేవ ఆపరేటర్లు, స్థానికులు ఉన్నారు.




## ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం



**దమ్మపేట, రూరల్ మే 5 ప్రభాతవార్త :**

ఉపాధి హామీ పనులపై మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి డి ఆర్ డి ఓ రవి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఏ పీ ఓ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశానుసారం ఉపాధి హామీపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచులు పనులు ప్రారంభించాలని, కనీసం 150 మంది కూలీలు పనిచేసేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పని దగ్గర ఉపాధి హామీ కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనులు ఎక్కువగా జరిగితే గ్రామపంచాయతీకి ఎక్కువగా నిధులు వస్తాయని, ఆ నిధులు గ్రామాల అభివృద్ధికి ఉపాధి నిధులు ఒక వరమని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, సర్పంచ్ ల సహకారం తీసుకొని నూరు శాతం పలు పూర్తి చేయాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా నర్సరీలలో మొక్కలు పెంచాలన్నారు. గ్రామాలలో మొక్కలు నాటే స్థలాలను గుర్తించాలన్నారు. హార్టికల్చర్ లో సన్నా, చిన్నకారు రైతులను గుర్తించి ఉపాధి హామీ పథకం ద్వారా వారికి లబ్ధి చేకూరేలా సర్పంచులు, కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో 31 గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం

**దమ్మపేట రూరల్ మే 5 ప్రభాతవార్త**



:దమ్మపేట మండల పరిధిలోని నాచారం గ్రామానికి చెందిన పెంబుల దుర్గ భవాని అనిపించకుండా పోయిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనపై ఎస్సై సాయి కిషోర్ రెడ్డి వివరాలు ప్రకారం పెంబుల రమాదేవి కుమార్తె దుర్గ భవాని (17) ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు రాసి ఇంటి వద్ద ఉంటుంది. నాలుగో తారీఖు రాత్రి 1:00 సమయంలో ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీనితో భవాని తల్లి రమాదేవి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## మేక మన్విత ను సన్మానించిన డీఈవో

**దమ్మపేట రూరల్ మే 5 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నాగుపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మేక మన్విత పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 571 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా మన్విత ను మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జగపతి, నాగుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కందిమళ్ళ సరళ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల మార్పిడి విధానం పాటించాలి...

- వాణిజ్య పంటలపై దృష్టి పెట్టండి..
- నియోజకవర్గ స్థాయి రైతుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే..



**సత్తుపల్లి మే 5 ప్రభాతవార్త:** రైతులు ప్రతి సంవత్సరం ఒకే రకమైన పంట సాగు చేయటం కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, తద్వారా భూమిలోని సారం తగ్గకుండా అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రైతులకు సూచించారు. సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ, ఉద్యానవన, పట్టుపరిశ్రమల, శాఖల ఆధ్వర్యంలో ఉద్యానవన పంటల సాగుపై రైతులతో నియోజకవర్గస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పాత వ్యవసాయ పద్ధతులకు స్వస్తి చెప్పి, ఆధునికవ్యవసాయపద్ధతులపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే రైతులుభూమిలో ప్రతిసారి ఒకే పంట సాగు చేయకుండా వివిధ రకాల పంటల మార్పు తో సాగు చేయడం వల్ల భూమిలో సారం తగ్గకుండా ఉండటమే కాకుండా దిగుబడులు కూడా రైతులు ఆశించిన విధంగా పొందవచ్చని ఎమ్మెల్యే అన్నారు. రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువులు వాడే విధంగా రైతులు ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. వరి పంట సాగు కన్నా వాణిజ్య పంటలైన పామాయి లు, మొక్కజొన్న, వేరుశనగ, తదితర పంటలను సాగు చేయటం వలన అధిక దిగుబడులతో పాటు అధిక లాభాలు పొందవచ్చు అని ఎమ్మెల్యే ఈ సందర్భంగా రైతులకు సూచించారు. వాణిజ్య పంటలు సాగుతో పాటు తేనె పెంపకం వల్ల కూడా అధిక లాభాలు గడించవచ్చని ఎమ్మెల్యే రైతులకు వివరించారు. రాష్ట్రంలో పామాయిల్ పంట సాగుపై రైతులు మక్కువ చూపుతున్నారని, ఈ పంట యేసిన మూడేళ్లకే రైతుకు లాభాలు ఆర్జించి పెడుతుందని, ఈ పంటకు ఏ విధమైన తెగుళ్ల లేకుండా దిగుబడులు సాధించవచ్చని ఎమ్మెల్యే అన్నారు. ఈ పంట సాగు చేసే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం నియోజకవర్గంలో ఏంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామంలో 100 కోట్ల రూపాయల అంచనాతో అధునాతన మలేషియా టెక్నాలజీతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగుతుందని త్వరలోనేప్రారంభించుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి, ఏ డి ఏ శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి, కల్లూరు, ఏఎంసీ ఛైర్మన్లు దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాష, బొంతు సుమలత వేణు, 5 మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, వై శ్రీనివాసరావు, ప్రసాద్ రాజు, ఏ ఈ ఓ లు, ఉద్యానవన శాఖ అధికారులు, నియోజకవర్గ స్థాయిలో రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

# కౌన్సిలర్స్ నిత్యం ప్రజల మధ్య ఉండే పనులు చేయాలి...

- అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించాలి...
- మున్సిపల్ కౌన్సిలర్స్ సమావేశంలో ఎమ్మెల్యే..



**సత్తుపల్లి మే 5 ప్రభాతవార్త:** సత్తుపల్లి మున్సిపాలిటీలో ఇటీవల ఎన్నికైన మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్స్, నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజలకు అవసరమైన పనులు చేసే విధంగా ఉండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు సూచించారు. ఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలో మంగళవారం సత్తుపల్లి మున్సిపాలిటీలోని ఇటీవల జరిగిన ఎన్నికల్లోగెలుపొందిన మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్, కౌన్సిలర్స్, వార్డు ఇన్చార్జీలు,పార్టీ పట్టణ అధ్యక్షులు, ల తో ఎమ్మెల్యే సమీక్షసమావేశంనిర్వహించారు. సమావేశానికి ముందుగా మున్సిపాలిటీలోనే 23 వార్డులలో నెలకొని ఉన్న వివిధ సమస్యలను కౌన్సిలర్స్ నుండిఅడిగితెలుసుకున్నారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలకు సుపరి పాలన అందిస్తున్నారని ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలందరికీ అందే విధంగా కౌన్సిలర్స్ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు లసహకారంతోమున్సిపాలిటీలో 25 కోట్ల రూపాయలతో నిర్వహించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు కౌన్సిలర్స్ కు వివరించారు. గతంలో ఏ ప్రభుత్వాలుచేయలేనటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నేడుఇందిరమ్మ పాలనలో రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయని ఇట్టి పథకాలుఅర్హులైననిరుపేదలకు అందే విధంగా ప్రతి కౌన్సిలర్ కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాష, బొంతు సుమలత వేణు, కౌన్సిలర్స్ తోట సుజలా రాణి, మట్ట దేవజ్యోతి, వివిరాడ అపర్ణ నాగభూషణం, ఉప్పు నాగమణి,మట్టప్రసాదు,దూదిపాల రాంబాబు, మందపాటి ప్రభాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాది చెన్నారావు, పార్టీ నాయకులు ఎండి కమల్ పాషా, పింగళి శామ్యూల్, నాయుడు వెంకటేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు హాజరైన వారిలో ఉన్నారు.

# ప్రగతి చక్ర అవార్డులలో సత్తుపల్లి డిపో ఉద్యోగుల ప్రతిభ...




**సత్తుపల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** ఖమ్మం ఆర్టీసీ రీజియన్ పరిధిలో భద్రాచలంలో రీజినల్ మేనేజర్ ఏ సరిరాం సమక్షంలో మంగళవారం జరిగిన ప్రగతిచక్ర అవార్డులలో సత్తుపల్లి డిపో ఉద్యోగులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినారు. ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవం లో సత్తుపల్లి డిపో ఉద్యోగులు ఎక్కువమంది అవార్డులు తీసుకోవడం విశేషం. డ్రైవర్ కేటగిరీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హైర్ బస్ డ్రైవర్లు ఎంఎస్ రావు, జీవి ప్రసాద్, పీవీబిరావు, వీరితోపాటు కండక్టర్లు మారేశ్వరరావు, యాదగిరి, గ్యారేజ్ విభాగం నుండి సాయి శ్రీనివాస్, మెకానిక్ మాధవరావు, వెల్డర్ ధనుంజయ్, తదితరులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రగతి చక్ర అవార్డులను అందుకున్నారు. వీరిని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం ప్రత్యేకంగా అభినందించి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు కూడా ఉత్తమ ఉద్యోగులుగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్తమ బస్టాండ్ గా సత్తుపల్లి డిపోను ఎంపిక చేయడం తో చేసిన బస్ స్టేషన్ మేనేజర్ జాలాది ఆనందంను ప్రత్యేకంగా అభినందించారు. సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ప్రగతి చక్ర అవార్డులు స్వీకరించిన ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు.




# కొనసాగుతున్న మున్సిపాలిటీ కార్మికుల నిరవధిక సమ్మె

**కల్లూరు, మే 05, ప్రభాతవార్త:**



కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణ ముందు గత నాలుగు రోజులుగా పెండింగ్ వేతనాలు కోసం నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా వేతనాలు అందక కార్మికులు అష్ట కష్టాలు పడుతున్నారని వారికి వేతనాలు అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. అనంతరం బి ఆర్ ఎస్ కౌన్సిలర్ల నాయకులు లక్కినేని రఘు, పెడకంటి రామకృష్ణ లు మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా కల్లూరు మున్సిపాలిటీ కార్మికులు వేతనాల కోసం నిరవధిక సమ్మె చేయడం దురదృష్టకరమని అన్నారు. వారు కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మికులతో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, మున్సిపాలిటీ సంఘం నాయకులు ఊడల కృష్ణమూర్తి, కార్యదర్శి ఉపాధ్యక్షులు చింతపల్లి శ్రీను, కంభంపాటి కోశాధికారిప్రకాష్ గొల్లమందల యశోద అంజలి సహాయ కార్యదర్శులు కట్టా నరసింహారావు బాబు గౌడ్, జగతి, మరియమ్మ, లక్ష్మీ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**




మండల పరిధిలోని మునలమడుగు గ్రామంలో పిడుగుపాటుకు గురై పూజారి రమేష్ ఇల్లు పూర్తిగా దగ్ధమై సర్వం కోల్పోయారు సర్వం కోల్పోయిన కుటుంబానికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బియ్యం. కూరగాయలు వంట పాత్రలు నిత్యవసర సరుకులు 5.500 రూపాయల నగదు అందించారు ఈ సందర్భంగా భద్రాచలం మార్కెట్ కమిటీ ఛైర్మన్ తెల్లం సీతమ్మ మాట్లాడుతూ అనుకోకుండా జరిగిన అగ్ని ప్రమాదానికి పూర్తిగా సర్వం కోల్పోయి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున ప్రతి ఒక్కరు స్పందించి తోచిన సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తెల్లం హరికృష్ణ పంచాయతీ ఉప సర్పంచ్ వాగే శ్రీధర్ సర్పంచులు మట్ట వెంకటేష్ తునికి జయరావు కంగాల వెంకటేష్ మాజీ సర్పంచులు తెల్లం వరలక్ష్మి మట్ట శివాజీ మాజీ ఎంపీటీసీ తెల్లం భీమరాజు దుమ్ముగూడెం మండల యూత్ ఉపాధ్యక్షుడు కారం నవీన్ వార్డు మెంబర్లు సవలం భద్రయ్య వాగె అల్లేష్ సకినం వెంకటరమణ సకినాశిరీష గుగులోతు ఉమామహేశ్వరి మడకం లక్ష్మీ కాంగ్రెస్ యూత్ నాయకుడు మట్ట శేఖర్ బాబు కాగితాల శివకుమార్ కొమరం గజేందర్ వాగిభరత్ నవీన్ వీరేష్ సున్నం కృష్ణ బాబు యఘడి సంతోష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహం: పోలీసులకు ఫిర్యాదు.

**తిరుమలయపాలెం: మే 05 (ప్రభాత వార్త)**

మండలంలోని ఓ గ్రామంలో మైనర్ బాలికకు వివాహం జరిపించిన ఘటనపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. 16 ఏళ్ల బాలికను 23 ఏళ్ల యువకుడు వివాహం చేసుకున్నట్లు గుర్తు తెలియని వ్యక్తులు గత నెల 27వ తేదీన బాలల సహాయవాణికి ఫిర్యాదు చేశారు. దీనిపై మరుసటి రోజు మండల అధికారులు, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు బాలిక ఇంటికి వెళ్లి విచారణ జరిపారు. విచారణ సందర్భంగా బాలిక తల్లిదండ్రులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి దూషించినట్లు సమాచారం. అనంతరం అధికారులు బాలల సంక్షేమ కమిటీకి ఫిర్యాదు చేశారు. బాలికను బాలల సంరక్షణ గృహానికి తరలించి మానసిక సలహాలు ఇప్పిస్తున్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం మైనర్ బాలిక వివాహం నేరం కావడంతో నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు పోలీసులను కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు వారోత్సవానికి రైతులే దూరం

**తిరుమలాయపాలెం, మే 05: (ప్రభాత వార్త)**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, రైతు వారోత్సవాలలో భాగంగా మంగళవారం తిరుమలాయపాలెంలో ఉద్యాన, ఆయిల్‌పామ్, కూరగాయల సాగు, సూక్ష్మ సేద్యంపై అవగాహన కార్యక్రమం జరిగింది. వ్యవసాయ జిల్లా ప్రత్యేక అధికారి శివానంద్, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, పాలేరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. సతీష్, గోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు, శాస్త్రవేత్త జామున రాణి, ఉద్యాన అధికారి పి. అపర్ణ, మండల వ్యవసాయ అధికారి ఎన్. సీతారామరెడ్డితో పాటు డ్రిప్, ఆయిల్‌పామ్ కంపెనీల ఉద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమానికి రైతుల హాజరు తక్కువగా నమోదైంది. సభా ప్రాంగణంలో అధికారులు, కంపెనీ ఉద్యోగులే అధికంగా కనిపించగా, రైతుల కోసం వేసిన కుర్చీలు చాలా వరకు ఖాళీగానే ఉన్నాయి. సమాచారం అందకపోవడం వల్లే రైతులు రాలేకపోయారని స్థానికులు చెబుతున్నారు.

"రైతు వారోత్సవం అంటే గ్రామాల్లో డప్పు చాటింపు వేయించి, రైతు వేదికల్లో నోటీసులు పెట్టి అందరికీ తెలియజేయాలి. ఈసారి ఆ ప్రచారం జరగలేదు" అని కొందరు రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడమని, క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం ప్రైవేటు కంపెనీలతోనే సరిపెడుతున్నారని రైతు సంఘాల నాయకులు విమర్శించారు. క్షేత్రస్థాయిలో ప్రచారం మరింత పెంచాలని రైతు సంఘాల నాయకులు సూచించారు.

## కంటి వెలుగు ఉచిత శస్త్ర చికిత్సలు...

**తిరుమలాయపాలెం: మే 05(ప్రభాత వార్త)**



హస్నాబాద్ గ్రామంలో సర్పంచ్ కొవ్వూరి పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మంగళవారం పాథమిక పాఠశాలలో వాసవి ఐ కేర్ బృందం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించింది. ఈ శిబిరంలో 100 మంది ప్రజలు పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 80 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని వాసవి ఐ కేర్ బృందం తెలిపింది. మరికొందరికి 50 శాతం రాయితీతో చికిత్స అందిస్తామని పేర్కొంది.

కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు, వైద్య బృందానికి సర్పంచ్ పద్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి ఐ కేర్ బృందం, బీఆర్ఎస్ మండల నాయకులు కీసర సంకీర్తన రెడ్డి, కొవ్వూరి సత్తిరెడ్డి, గ్రామ నాయకులు కొవ్వూరి సందీప్ రెడ్డి, మోటపోతుల శ్రీనివాస్, కాశిమల్ల మహేంద్ర, కొత్తపల్లి వెంకటరెడ్డి, పల్లి భాస్కర్, పల్లి వెంకన్న, మాగి మల్లయ్య, మాగి సతీష్, పల్లి నవీన్ పాల్గొన్నారు.

## చెరుకు రైతులకు సబ్సిడీ చెక్కుల పంపిణీ



**నేలకొండపల్లి, మే 5 ప్రభాతవార్త:**

చెరుకు రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు సిడిసి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణరెడ్డి వెల్లడించారు. మంగళవారం అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ నందు సిడిసి ద్వారా చెరుకు రైతులకు మంజూరైన బోదేసెట్ ల సబ్సిడీ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిడిసి చైర్మెన్ ఎర్రబోలు సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు తెలుసుకుని, వారికి ఆర్థికంగా బలం చేకూర్చే విధంగా రైతుల సమస్యలను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడిసి అసిస్టెంట్ కమిషనర్ రవీందరరావు, మధుకాన్ షుగర్స్ సంస్థ ఏ.వి.పి. వై. కోటయ్య, రాజేశ్వరపురం సర్పంచ్ దండ రంగయ్య, చెరకు రైతులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పై ఐక్యంగా ఉద్యమించాలి



**నేలకొండపల్లి, మే 5 ప్రభాతవార్త:**

కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పై ఐక్యంగా ఉద్యమించాలనిసిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కె.వి. రామిరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మేడే పర్వ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మిక జెండాను ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వడ్లమూడి మైసయ్య ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల పని గంటల తగ్గింపుకై ఆనాడు చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం వచ్చిందన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 8 గంటల పని దినం స్థానంలో నేడు కేంద్రంలోని అధికార బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ 12 గంటల పని దినాలను పెంచారని విమర్శించారు. కార్మిక హక్కులు, చట్టాలను కాపాడాలంటే, బతుకు భద్రంగా ఉండాలంటే పోరాటాలే శరణ్యమని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్ ల సీనియర్ నాయకులు మైసయ్య, బల్లి వెంకన్న, బల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 6న ఉపాధి హామీ లక్ష్యాలపై సమీక్ష

**తిరుమలాయపాలెం: మే 05 (ప్రభాత వార్త)**

ఉపాధి హామీ పథకం కింద ఏప్రిల్, మే నెలలకు నిర్దేశించిన పనిదినాల లక్ష్యాలను పూర్తి చేయడంపై ఈనెల 6వ తేదీన మండల స్థాయిలో సమీక్ష సమావేశం జరగనుంది. ఈనెల 6వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ ఎస్.కే. సిలార్ సాహెబ్ తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల వారీగా కూలీల నివేదిక మెరుగుదల, కూలీల సమీకరణ, గ్రామ పంచాయతీ, ఆవాసాల వారీగా సరిపడా పనుల కల్పన, పని ప్రదేశాల్లో సౌకర్యాలు, కూలీల వేతనాల చెల్లింపులు, తాగునీటి కార్యాచరణ ప్రణాళిక, గృహ నిర్మాణాల అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశానికి అందరు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మండల పంచాయతీ అధికారి, గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్, మిషన్ భగీరథ అధికారులు పూర్తి సమాచారంతో తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీఓ ఆదేశించారు.




## పిఏసిఎస్ చైర్మన్ లుగా బాధ్యతలు స్వీకారం



**నేలకొండపల్లి, మే 5 ప్రభాతవార్త:**

హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో నేలకొండపల్లి మండలం లోని వివిధ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల అధ్యక్షులు మంగళవారం ఆయా సంఘాలలో తిరిగి పదవి బాధ్యతలు స్వీకరించారు. పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ గా డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నాచేపల్లి పీఏసీఎస్ చైర్మన్ గా తన్నీరు సత్యనారాయణ, బోదులబండ పిఏసిఎస్ చైర్మన్ గా అనంతు కాశయ్య, చెన్నారం పిఏసిఎస్ చైర్మన్ గా వందనపు నాగేశ్వరరావు, రాజేశ్వరపురం పిఏసిఎస్ చైర్మన్ గా తన్నీరు కృష్ణమూర్తి పదవి బాధ్యతలు స్వీకరించారు. కాగా, మూటాపురం, మండ్రాజుపల్లి, రామచంద్రాపురం పిఏసిఎస్ అధ్యక్షులు బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. కొత్త పాలకవర్గాల నియామకం జరిగే వరకు ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలను తిరిగి కొనసాగించేందుకు ఆదేశిస్తూ సోమవారం రాత్రి సహకార శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సహకార సంఘాల పాత పాలకవర్గాలు తిరిగి బాధ్యతలు చేపడుతున్నాయి.

## ఘనంగా రాయల పుట్టినరోజు వేడుకలు



**నేలకొండపల్లి, మే 5 ప్రభాతవార్త:**

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పీఎస్ఆర్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా రాయల నూతన గోదాములు నిర్మిస్తూ సంస్థను పటిష్ట పరుస్తున్నారని కొనియాడారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి ఆనందోత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రేగూరి వాసవి, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, మామిడి వెంకన్న, దోసపాటి చంద్రశేఖర్, రాయపూడి రోహిత్, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, కొమనబోయిన సీత, పసుపులేటి ఉపేందర్, మేళ్లచెరువు నాగేశ్వరరావు, అనంతు సత్యనారాయణ, బాబురెడ్డి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, గొలుసు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చర్మం ఒలిచిన జీవాలు: వైద్యం కోసం ఎదురుచూస్తున్న మూగజీవులు

**తిరుమలయపాలెం: మే 05(ప్రభాత వార్త)**

"మాటలు రావు కానీ, బాధ తెలుసు... ఆకలి తెలుసు" అని మూగగా రోదిస్తున్నాయి ఆ జీవాలు. మండలంలోని బచ్చోడుతో పాటు పలు గ్రామాల్లో వీధి కుక్కలు తీవ్రమైన చర్మవ్యాధితో అడుగడుగునా నరకం చూస్తున్నాయి.

బచ్చోడు గ్రామ శివారులో ఓ వీధి కుక్క వైరస్ కారణంగా ఒంటిపై వెంట్రుకలు పూర్తిగా ఊడిపోయి, చర్మం కమిలి, గాయాలతో రక్తం కారుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఎండకు మాడిపోతూ, దురదకు తట్టుకోలేక గోడలకు రాసుకుంటూ, నొప్పితో విలవిలలాడుతున్న దాని దీన స్థితి చూపరులను కంటతడి పెట్టిస్తోంది. ఇదే పరిస్థితి మండల వ్యాప్తంగా మరికొన్ని వీధి కుక్కలకు కూడా ఉందని స్థానికులు చెబుతున్నారు. "బచ్చోడులోనే కాదు, పక్క ఊళ్లలో కూడా చర్మం ఊడిపోయి తిరుగుతున్న కుక్కలు చాలా ఉన్నాయి. మాకు జాలేసి అన్నం పెడతాం. కానీ వాటికి కావలసింది వైద్యం. పశు వైద్యశాలకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

మూగజీవాల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తోంది. ప్రతి మండలంలో పశు వైద్యశాలలు, సంచార వాహనాలు ఉన్నాయి. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇలాంటి మూగజీవాలకు వైద్యం అందడం గగనమే అవుతోంది. "మనుషులకే వైద్యం సరిగా అందని రోజుల్లో కుక్కలను ఎవరు పట్టించుకుంటారు" అనే నిర్లక్ష్య ధోరణి అధికారుల్లో స్పష్టంగా కనిపిస్తోందని జంతు ప్రేమికులు మండిపడుతున్నారు. చర్మవ్యాధులు మనుషులకు కూడా సోకే ప్రమాదం ఉందని, వెంటనే పశు వైద్యాధికారులు స్పందించి మండల వ్యాప్తంగా చర్మవ్యాధితో బాధపడుతున్న కుక్కలకు చికిత్స అందించాలని, వీధి కుక్కలకు వ్యాక్సినేషన్, వైద్య శిబిరాలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# 13 నుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

## జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు

### పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 5 ప్రభాతవార్త**

జిల్లాలో ఈనెల 13 నుండి ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయని, ఇందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ కన్వీనర్ హెచ్.వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈనెల 13 నుండి 21వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని, ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లుగా పరీక్షలు ఉంటాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 6684 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, వారిలో 4994 మంది, ప్రథమ సంవత్సరం 2190 ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారని చెప్పారు.



విద్యార్థుల కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 26 కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. అన్ని కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, ప్రతి కేంద్రంలో ఇద్దరు ఏఎన్ఎంలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యార్థులు సమయానికి చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనుందని నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుధ్యం కల్పించాలని విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలను ఆదేశించడం జరిగింది. పరీక్షల పారదర్శకత కోసం రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రెండు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామన్నారు. ప్రశ్నాపత్రాలను సురక్షితంగా పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే చీఫ్ సూపరింటెంట్లు, అధికారులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, వివిధ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



## పదో తరగతి ఫలితాలపై డిఈఓ సమీక్ష...

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 5 ప్రభాతవార్త:**

ఏప్రియల్ 29న వెలువడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలపై జిల్లా విద్యాశాఖాధికారి నాగలక్ష్మి ్మ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సంవత్సరం 12,727 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 11506 ఉత్తర్ణత సాధించి 90.58!! సాందించారని, తక్కువ శాతం ఉత్తీర్ణత ప్రదానోపాద్యాయుల నుండి వివరణలు తీసుకున్నారు. జిల్లాలో తెలుగు సబ్జెకు లో ఫెయిల్ అయ్యారని సంబంధిత ప్రదానాపాద్యాయుల నుండి వివరణలు తీసుకున్నారు. వచ్చే సంవత్సరం నుండి ఒక ప్రణాళిక ప్రకారం సబ్జెకూ బోదిస్తూ 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి ఫైయిల్ అయిన విద్యార్థులకు రెమిడియల్ తరగతులు పాఠశాలల్లో నిర్వహించి విద్యార్థులందరూ జూన్ లో జరిగే సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాదించాలన్నారు. అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 11 నుండి పీఎం శ్రీ పాఠశాలలో సమ్మర్ క్యాంప్స్, అదేవిధంగా 12 నుండి ఎస్ఎస్సి రెమిడియల్ క్యాంప్స్, 14న జయశంకర్ బడిబాట 15న వైబ్రరీ డి, 16న ఆర్ట్స్, క్రాఫ్స్ !! కల్చరల్ పాఠశాలలో నిర్వ హించాలన్నారు. జిల్లాలో టాప్ టెన్ మార్కులు సాదించిన విద్యార్థులను సన్మానించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ యస్ శంభుప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ యస్. మాదవరావు మండల విద్యాశఖధికారులు, ప్రధానో పాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ పాల్గొ న్నారు.



## వ్యవసాయశాఖ "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"

### కరివారిగూడెంలో అన్నదాతలకు అవగాహన కార్యక్రమం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 5**

మండల పరిధిలోని కరివారిగూడెం గ్రామంలో కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం అన్నదాతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ సర్పంచ్ బోడా దుర్గ భీమారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ భరత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి రకాలను మాత్రమే రైతులు పండించాలని తెలిపారు. అలాగే రైతులు పోటీతత్వంతో మోతాదుకు మించి ఎరువులను వాడకం చెయ్యడం వలన భూసారం తగ్గిపోతుందని తెలిపారు. విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ హేమ శరత్ చంద్ర మాట్లాడుతూ రైతులు జాగ్రుతులై విచక్షణతో ఎరువుల వినియోగన్ని చేపట్టాలని కోరారు. ఉద్యాన శాస్త్రవేత్త శివ మాట్లాడుతూ రైతులు ఒకే రకమైన పంటలను పండిస్తున్నారని, అందువలన రైతులకు కూడా గిట్టుబాటు కావడం లేదని అన్నారు. గ్రామ సర్పంచ్ బోడా దుర్గా భీమారావు మాట్లాడుతూ రైతులు అందరూ కృషి విజ్ఞాన కేంద్రం సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలువురు రైతులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలు సాగు చేయాలి



## మిశ్రమ పంటల సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలి

### ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, మే 5 ప్రభాతవార్త**

రైతులు కేవలం సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటల సాగును విస్తరించుకోవాలని ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని భువన గార్డెన్స్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, రెండవ రోజు "ఉద్యాన పంటల సాగు"పై నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు పంటల విభిన్నీకరణ అత్యంత ఆవశ్యకమని, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని



సూచించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ ఆటోమేషన్, సిరికల్చర్, ఆయిల్ పామ్ స్టాళ్లను ఆయన పరిశీలించి, ఆధునిక పద్ధతులపై ఆసక్తిగా ఆరా తీశారు. నీటి సంరక్షణ పద్ధతులు పాటించడం వల్ల సాగు ఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయని, వాతావరణ మార్పులను తట్టుకునే పంటలపై అవగాహన కలిగి ఉండాలని రైతులకు హితవు పలికారు. నిపుణులు వివరించిన సాగు మెళకువలను పాటించి రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపుదల వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు క్షేత్రస్థాయిలో వివరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జె. కిషోర్, ఉద్యాన అధికారి డి. దేవప్రసాద్, హెచ్.ఈ.ఓ వసంత, పీఏసిఎస్ అధ్యక్షులు మండే హనుమంతరావు, ఏ.ఓలు, ఏ.ఈ.ఓలు, రైతులు పాల్గొన్నారు.

# జిలా అథ్లెటిక్స్ ఎంపికలు ప్రారంభం

**కొత్తగూడెం టౌన్, మే 5 ప్రభాతవార్త**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం, ప్రగతి క్రీడా మైదానంలో మంగళవారం ఉదయం జరిగిన జిల్లా త్రో, జంప్ అథ్లెటిక్ పోటీలను రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఓ.సుధాకర్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అథ్లెటిక్స్ ప్రాక్టీస్ చేయడం వల్ల రాష్ట్ర, జాతీయ స్థాయిలో పథకాల పొందటమే కాకుండా యూనిఫామ్ ఉద్యోగాలు అయినటువంటి పోలీస్, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ లాంటి ప్రభుత్వ కొలవుల సంపాదించడానికి అథ్లెటిక్స్ ఎంతో ఉపయోగపడతాయని యువత అథ్లెటిక్స్ ప్రాక్టీస్ చేయడం ద్వారా తమ కలలు నెరవేర్చుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే మహిదర్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు గత కొద్ది సంవత్సరాల నుంచి రాష్ట్ర ఛాంపియన్ గా రాణిస్తున్నారని అదే స్ఫూర్తితో ఈ నెల 10 వ తేది హనుమకొండ, జే ఎన్ స్టేడియం లో జరగబోవు రాష్ట్ర త్రో, జంప్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా రాణించాలని క్రీడాకారులను కోరారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి డి. మల్లికార్జున్ అద్వర్యంలో జరిగిన పోటీలను, జిల్లా అథ్లెటిక్ కోచ్ లు నాగేందర్, ఎ. వందన, రియాజ్ పాషా లు నిర్వహించారు. అనంతరం క్రీడాకారులకి మెడల్స్ ను ఇన్స్పెక్టర్ సుధాకర్రావు బహూకరించారు.